# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సంపుటి : 13 సంచిక : 137 పేజీలు : 8 వెల : 1/- శుక్రవారం 6 ఫిబ్రవరి 2026


## ఆంధ్రా యూనివర్సిటీకి బాంబు బెదిరింపు




విశాఖపట్నం ( ప్రతినిధి):

నగరంలోని ఆంధ్రా యూనివర్సిటీ (ఏయూ) బాంబు బెదిరింపు వచ్చింది. వర్సిటీలో బాంబు పెట్టినట్లు ఆగంతకులు మెయిల్ పెట్టారు. దీంతో పోలీసులు అప్రమత్తయ్యారు. సీపీ ఆదేశాలతో మూడో పట్టణ పోలీసులు ఏయూలో తనిఖీలు చేపట్టారు. ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ గురించి ప్రజలకు వాస్తవాలు తెలియాలి

## : కూటమి నేతలు

తిరుపతి (ప్రతినిధి) :

**పవిత్రమైన తిరుమల లడ్డూని కల్తీ చేసిన వైఎస్సార్సీపీ పాలకులు వెంకటేశ్వరస్వామి పైనే దాడికి ఒడిగట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలతో పాటు ఎక్కడ వీలు చిక్కితే అక్కడ అన్నట్లుగా పది దేవాలయాల్లో కల్తీకి పాల్పడడంతో పాటు అనేక దేవాలయాలను ధ్వంసం చేశారని మండిపడ్డారు. భగవంతుడుపై పగ పట్టి, ఏడుకొండల్ని రెండు కొండలుగా చిత్రీకరించిన నేపథ్యం వైఎస్సార్సీపీదని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్? దుయ్యబట్టారు. దేవుడితో పెట్టుకున్నవాడు సర్వనాశనం అయిపోతాడు తప్ప బతికి ఉన్న దాఖలాలు లేవని ఆక్షేపించారు. అన్యమతస్థుల ప్రాబల్యం పెంచి దానిని ఓటు బ్యాంకుగా మార్చుకునే కుట్రకు వైఎస్సార్సీపీ తెరలేపిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆరోపించారు. మహాపచారానికి పాల్పడిన వారిని దేవుడి ముందు మోకరిల్లేలా చేస్తామని కూటమి నేతలు హెచ్చరించారు.**




ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై కూటమి పార్టీ అగ్రనేతలు కీలకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, ఆనం రాంనారాయణ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, పార్ధసారథి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులు పాల్గొన్నారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు తమ వద్ద ఉన్న వివరాలను నేతలకు వెల్లడించారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన కల్తీ లడ్డూ వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని సమావేశంలో నిర్ణయించుకున్నారు.

ఎన్డీడీబీ నివేదిక జంతు కొవ్వు అవశేషాలతో కూడిన రసాయనాలు తిరుమల ప్రసాదానికి వాడారని నిర్ధారించటంతో పాటు లడ్డూలో అసలు నెయ్యే లేదని సిట్ నివేదిక ఇచ్చిన విషయాలు ప్రజల ముందు పెట్టారు. కల్తీ లడ్డూపై తమకు సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందంటూ వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారానికి కలసి కట్టుగా చెక్ పెట్టాలని నిర్ణయించారు. ఇందుకనుగుణంగా మూడు పార్టీల నేతలు కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

కరుడుగట్టిన నేరస్థుడు అసత్యాన్ని నమ్మించేందుకు చేసే ప్రయత్నమే కల్తీ లడ్డూ విషయంలో జగన్ చేస్తున్నాడని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జరిగిన అపవిత్రాన్ని సరిచేసేందుకు దేవుడు కల్పించిన మహా సంకల్పంగా తిరుమల లడ్డూ వ్యవహారాన్ని తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు దేవుడంటే కూడా లెక్కచేయలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఘోరమైన నేరం చేసి మహా పాపానికి ఒడికట్టి ఎదురుదాడి చేస్తున్నారన్న సీఎం, విషయాన్ని ఇంతటితో వదలమని స్పష్టం చేశారు. బ్రిటీష్ వాళ్లు సైతం వేంకటేశ్వరస్వామి జోలికి రాలేదని అన్నారు. వైఎస్సార్సీపీ వాళ్లు దేవుడితోనే పెట్టుకున్నారని మండిపడ్డారు. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినా ఎందుకు నివేదికను తొక్కిపెట్టారని నిలదీశారు. అలిపిరి బాంబు బ్లాస్ట్?లో తనకు లభించిన పునర్జన్మ దేవుడి మహిమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

వైఎస్సార్సీపీ నేతలు చేయకూడని మహా పాపం చేసి మళ్లీ బూతులు మాట్లాడుతూ మైండ్ గేమ్ ఆడతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిపై విశ్వాసం లేకపోతే భక్తుల మనోభవాల జోలికి రాకూడదని హితవు పలికారు. అలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దేవుడికి అపచారం జరిగినప్పుడు ఎవరైనా ముక్త కంఠంతో ఖండించాలన్నారు. ఎన్నో రసాయనాలు కలసినా భక్తుల ప్రణాలకు ప్రమాదం వాటిల్లలేదంటే అది దేవుడి మహిమే అని చెప్పారు. మహాపాపం చేసి ఎదురుదాడి చేస్తుంటే ఉపేక్షించాలా అని నిలదీశారు. వేంకటేశ్వరస్వామి నిస్సహాయకుడు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు.

వదిలిపెట్టేది లేదు: భగవంతుడుపై పగ పట్టి ఏడుకొండల్ని రెండు కొండలుగా చిత్రీకరించిన నేపథ్యం వైఎస్సార్సీపీది అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆరోపించారు. భగవంతుడితో పెట్టుకున్నవాడు సర్వనాశనం అయిపోతాడు తప్ప బతికి ఉన్న దాఖలాలు మిగతా 2వ పేజీలో

## తిరుమల పవిత్రత దెబ్బతీసేలా వ్యవహరించారు

### ఉపేక్షించేది లేదు: చంద్రబాబు

- ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే భగవంతుడు ఊరుకోరు
- పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- అన్నీ తెలిసే మౌనంగా ఉంటే మహాపాపం కాదా? అని ప్రశ్నించిన చంద్రబాబు




అమరావతి (ప్రతినిధి) :

**కరుడుగట్టిన నేరస్థుడు అసత్యాన్ని నమ్మించేందుకు చేసే ప్రయత్నమే కల్తీ లడ్డూ విషయంలో జగన్ చేస్తున్నాడని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జరిగిన అపవిత్రాన్ని సరిచేసేందుకు దేవుడు కల్పించిన మహా సంకల్పంగా తిరుమల లడ్డూ వ్యవహారాన్ని తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ వ్యవహారాన్ని కూటమి నేతలంతా సమావేశమై ఏం చర్యలు తీసుకోవాలి, ఎలా ముందుకు వెళ్లాలని చర్చించారు. అనంతరం కూటమి నేతలు మీడియాకు వివరాలు వెల్లడించారు.**

ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు దేవుడంటే కూడా లెక్కచేయలేదని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘోరమైన నేరశ్ చేసి మహా పాపానికి ఒడికట్టి ఎదురుదాడి చేస్తున్నారన్న సీఎం, విషయాన్ని ఇంతటితో వదలమని స్పష్టం చేశారు. బ్రిటీష్ వాళ్లు సైతం వేంకటేశ్వరస్వామి జోలికి రాలేదని అన్నారు. వైఎస్సార్సీపీ వాళ్లు దేవుడితోనే పెట్టుకున్నారని మండిపడ్డారు. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినా ఎందుకు నివేదికను తొక్కిపెట్టారని నిలదీశారు. దేవుడంటే లెక్కలేని తనమని అనుకోవాలా? విశ్వాసం ఉండే భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనేది మీ లక్ష్యమా? అని ప్రశ్నించారు.

దేవునికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉందని, అపవిత్రత జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారన్నారు. ఇది దేవుని కార్యక్రమంగా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. వెంకన్న స్వామి లడ్డూ మాదిరిగా తయారు చేయాలని చూస్తే ఎక్కడా సాధ్యం కాలేదని, అంతటి పవిత్రత ఉన్న తిరుమల లడ్డూ తినాలంటేనే భయపడే పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. తాను ముఖ్యమంత్రి కాగానే తిరుమల మొదలుపెట్టినట్లు తెలిపారు. పొరపాటు జరుగుతోందని నమూనాలను పరీక్షలకు పంపినట్లు స్పష్టం చేశారు. ఎన్‌డీడీబీ నివేదికలోని అంశాన్నే తాను ప్రస్తావించినట్లు వెల్లడించారు.

దేవుని పవిత్రత దెబ్బతీయడం మహాపాపం కాదా అని అన్నారు. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదన్న సీఎం, బ్రిటీష్ వాళ్లు కూడా వెంకన్నస్వామి జోలికి రాలేదని ఇంకా అభివృద్ధి చేశారని తెలిపారు. తప్పు చేసి దాని నుంచి ప్రజలను దృష్టి మరల్చేందుకు మాపైనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఒక నివేదిక మిగతా 2వ పేజీలో

## క్షమాపణ అడగకుండా ఎదురుదాడి

### భగవంతుడి ముందు మోకరిల్లే వరకు వదలం: పవన్‌కల్యాణ్

- నెయ్యి లేదని అన్ని నివేదికల్లో తేటతెల్లమైంది
- ఏ నివేదికలోనూ క్లీన్‌చిట్ ఇవ్వలేదనేది వాస్తవం
- ఫిష్ ఆయిల్, పందికొవ్వు ఉండే అవకాశం
- ఈ అంశం ఏ ఒక్క మతానికి సంబంధించినది కాదు




అమరావతి ( ప్రతినిధి) :

**భగవంతుడుపై పగ పట్టి ఏడుకొండల్ని రెండు కొండలుగా చిత్రీకరించిన నేపథ్యం వైఎస్సార్సీపీది అని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆరోపించారు. భగవంతుడితో పెట్టుకున్నవాడు సర్వనాశనం అయిపోతాడు తప్ప బతికి ఉన్న దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుణ్ణి క్షమాపణ కోరకుంటే మట్టి కరిసిపోతారని మండిపడ్డారు. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టమని ఆయన హెచ్చరించారు. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై కూటమి నేతలు సమావేశమై చర్చించారు.**

హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నామని పవన్?కల్యాణ్? స్పష్టం చేశారు. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరమని అన్నారు. 2022లోనే కల్తీ నిర్ధారణ అయినా ఆయోధ్యకు కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారని ఆరోపించారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని హితవు పలికారు. అన్ని నివేదికలు ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయన్నారు.

ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పిందన్నారు. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నామని తెలిపారు. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నామన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే వాస్తవాలు బయటపెడుతున్నామని తెలిపారు. వైఎస్సార్సీపీ హయాంలో పెద్ద ఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఏ చర్య లేదని పవన్‌కల్యాణ్ విమర్శించారు.

#### వాళ్లకే వాళ్లు క్లీన్?చిట్?!:

కల్తీ లడ్డూ వ్యవహారంలో సాక్షి పేపర్ రిపోర్ట్ ఆధారంగా తమకు తామే వైఎస్సార్సీపీ క్లీన్ చిట్ ఇచ్చుకోవటం దుర్మార్గమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ధ్వజమెత్తారు. అన్యమతస్థుల ప్రాబల్యం పెంచి దానిని ఓటు బ్యాంకుగా మార్చుకునే కుట్రకు వైఎస్సార్సీపీ తెరలేపిందని ఆయన ఆరోపించారు. అన్యమతస్థుల ప్రాబల్యం వైఎస్సార్సీపీ పెంచే కుట్రలను రాజీలేకుండా కూటమి ప్రభుత్వం మిగతా 2వ పేజీలో

## రోజుకో ఊరు తిరుగుతూ పెద్ద పులి హడల్..

# మరో మూడు ఆవులను చంపి..

రాజానగరం ప్రతినిధి) :

తూర్పుగోదావరి జిల్లాలో గత ఐదు రోజులుగా ప్రజలు, అటవీ అధికారులకు పెద్ద పులి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. రోజుకో ఊరు తిరుగుతూ హడలెత్తిస్తోంది. మంగళవారం రఘునాథపురంలో పశువును చంపిన పులి.. బుధవారం రాత్రి రాజానగరం మండలంలో మళ్లీ పంజా విసిరింది. పుణ్యక్షేత్రం - జి.యర్రంపాలెం గ్రామాల మధ్య మూడు ఆవులు, ఓ దూడను చంపేసింది. పుణ్యక్షేత్రం గ్రామంలోని ఓ పామాయిల్ తోటలో ఆవును బలితీసుకుంది. అనంతరం జి.యర్రంపాలెంలోని మరో తోటలో రెండు ఆవులు, దూడను చంపింది. గురువారం ఉదయం స్థానికులు ఈ విషయాన్ని గుర్తించి అధికారులకు తెలిపారు. దీంతో అటవీశాఖ అధికారులతో పాటు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అక్కడికి చేరుకుని మిగతా 2వ పేజీలో



## వివేకా హత్య కేసు.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



ఢిల్లీ (ప్రతినిధి) :

వివేకానంద రెడ్డి హత్య కేసు తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఆదేశాలను కొనసాగించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. నెల రోజుల్లో పూర్తి చేయాలన్న సీబీఐ కోర్టు ఉత్తర్వును సవరించి.. సాధ్యమైనంత త్వరగా దర్యాప్తును పూర్తి చేయాలని స్పష్టం చేసింది. దర్యాప్తు సమయంలో ఇంకా ఎవరినైనా పిలవాల్సివస్తే దానికి ఎలాంటి అడ్డంకులు లేవని జస్టిస్ ఎంఎం సుందరేశ్ స్పష్టం చేశారు. ట్రయల్ కోర్టు ఉత్తర్వుల్లో ఆ విషయం స్పష్టంగా ఉన్నందున యథాతథంగా దర్యాప్తు కొనసాగించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది.

నినాదం

నిఖార్సైన జర్నలిజం

# రవికుమార్ చొరవతో శ్మశానవాటికలో పరిశుభ్రత..



**గాజువాక, విలేకరి**

జీవీఎంసీ 58వ వార్డు శివారు గ్రామాలైన ఎదురువానిపాలెం, ములగాడ గ్రామాల శ్మశానవాటికలు ఎన్నో సంవత్సరాలుగా తుప్పలు, చెట్ల పొదలు, పాముల పుట్టలతో నిండి శుభ్రతకు నోచుకోకపోవడంతో ఆ రెండు గ్రామాలలో ఎవరైన మృతి చెందితే ఆ మృత దేహాల దహనకాండకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండడంతో గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళినా ప్రయోజనం లేకపోయింది. ఇటీవల వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన డి రవికుమార్ ఆ సమస్యను గుర్తించి ఉన్నత అధికారుల అనుమతితో బుధవారం సాయంత్రం జేసీబీతో ఆ రెండు శ్మశానవాటికలను శుభ్రం చేయించారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న సమస్యను బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ రోజులలోనే పరిష్కరించిన శానిటరీ ఇనిస్పెక్టర్ డి రవికుమార్ తో పాటు శానిటరీ సూపర్ వైజర్ పోతాబత్తుల రాంబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# 92వ వార్డులో ఎమ్మెల్యే గణబాబు పర్యటన



**గోపాలపట్నం, విలేకరి**

జీవీఎంసీ 92వ వార్డులో గురువారం ప్రభుత్వవిప్ స్థానిక ఎమ్మెల్యే గణబాబు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరానగర్ నుండి లక్ష్మీనగర్, బుచ్చిరాజుపాలెం, మీదుగా ఎన్ ఏడీ కొత్తరోడ్ వెళ్లే మార్గంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించి ప్రజలు నడిచి వెళ్లే మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులను నివారించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరలో ప్రజలకు ఆ రహదారిని అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో జెడ్సీ విస్తృత పర్యటన..



**గాజువాక, విలేకరి**

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి పారిశ్రామిక ప్రాంతంలో గల 58, 59, 60, 61వ వార్డులలో గురువారం వెస్ట్ జోన్ కమీషనర్ కె హేమావతి విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా జింక్ గేటు దగ్గర నుండి మల్కాపురం వరకూ గల ప్రధాన రహదారిని అలాగే గుల్లలపాలెం మహాత్మాగాంధీ వాణిజ్య సముదాయాన్ని, మల్కాపురం మరిడిమాంబ ఆలయం వద్ద గల ప్రధానగెడ్డను ఆమె పరిశీలించి పారిశుధ్య నిర్మూలనపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసి పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా నిత్య పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనిస్పెక్టర్ల సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, శానిటరీ ఇనిస్పెక్టర్లు ఉరుకూటి సతీష్ యాదవ్, రమేష్, డి రవికుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం..


**గాజువాక, విలేకరి**

గాజువాక పోలీస్టేషన్ పరిధి మారుతీ సర్కిల్ నుండి ములగాడ వెళ్ళే రహదారిలో గల విశాఖపట్నం పోర్టు లాజిస్టిక్స్ లిమిటెడ్ ఎదురుగా ఉన్న మురుగుకాలువలో సుమారు 50 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గురువారం మధ్యాహ్నం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న గాజువాక పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి స్థానికుల నుండి వివరాలను సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్థం నిమిత్తం కేజీహెచ్ కు తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బంగారం... భద్రతా? భారమా?

**భారతీయ సామాజిక, ఆర్థిక వ్యవస్థల్లో బంగారం కేవలం విలు వైన లోహం మాత్రమే కాదు; అదొక సెంటిమెంట్, సామాజిక హోదా. ప్రస్తుతం మధ్యతరగతి మనస్థితికి, జాతీయ ఆర్థిక నిర్మా ణానికి మధ్య ఇది ఒక విరోధాభాసగా మారింది. ఒకవైపు బంగారం కొనాలనే సామాజిక అంచనాలు, మరోవైపు కొనలేని ఆర్థిక వాస్త వాల మధ్య సామాన్య కుటుంబాలు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నాయి. బంగారం ధరల పెరుగుదల ప్రభావం ప్రధానంగా ఆడపిల్లల తల్లిదండ్రులపై పడుతోంది. సమాజంలో వేళ్లూనుకున్న కట్నకానుక కల సంస్కృతి, పరువు--ప్రతిష్ఠల పేరిట సాగే ఆడంబరాలు ఒక సామాజిక సంక్షోభాన్ని సృష్టిస్తున్నాయి.**



కుమార్తె వివాహం కోసం జీవితకాలపు పొదుపును ఖర్చు చేయడమే కాకుండా, బ్యాంకులు, ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేసి చివరకు 'అప్పుల చక్రం'లో చిక్కుకుంటున్నారు. సంపన్న వర్గాలకు బంగారం ఒక 'హెడ్జింగ్' సాధనం. మార్కెట్ అస్థిరత ఉన్న ప్పుడు అది భద్రమైన పెట్టుబడిగా మారి వారి సంపదను పెంచుతుంది. అయితే ఇదే క్రమంలో సామాజిక, ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయి. దేశ ఆర్థిక కోణంలో చూస్తే, ప్రపంచంలోనే అగ్రగామి బంగారం దిగుమతి దేశంగా భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వలపై ఒత్తిడి ఎదుర్కొంటోంది.

ఇది చెల్లింపుల సమతుల్యత లోటును పెంచి, రూపాయి విలువను బలహీనపరుస్తోంది. రూపాయి బలహీనపడితే దిగుమతుల ఖర్చు పెరిగి ద్రవ్యోల్బణం మళ్లీ తీవ్రమవుతుంది. కీలకమైన అంశం ఏమిటంటే, బంగారంపై పెట్టే అధిక పెట్టుబడి వల్ల దేశంలో ఉత్పాదక మూలధనం క్షీణిస్తోంది. పరిశ్రమలు, మౌలిక సదుపా యాలు, సాంకేతిక రంగాల్లో పెట్టుబడిగా వెళ్లాల్సిన నగదు బంగారంరూపంలో అచేతనంగా ఉండిపోతోంది. ఇది దేశ ఆర్థికవృద్ధి రేటును మందగింపజేస్తూ 'అవుట్‌పుట్ గ్యాప్'ను సృష్టిస్తోంది. ప్రభుత్వం సావరీన్ గోల్డ్ బాండ్లు, జీఎస్టీ వంటి చర్యల ద్వారా భౌతిక బంగారం వైపు ప్రజలు వెళ్లకుండా చూస్తున్నా, సామాజిక దృక్పథం మారనంతవరకు ఆశించిన ఫలితం ఉండదు.

బంగారాన్ని గౌరవానికి చిహ్నంగా కాకుండా, ఒక సాధారణ పెట్టుబడిగా మాత్రమే చూడాలి. ప్రజలు మ్యూచువల్ ఫండ్లు, పెన్షన్ పథకాల వంటి ప్రత్యా మ్నాయ మార్గాలను ఎంచుకోవాలి. పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక విద్యనుఅందించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలి. బంగారం ధరల పెరుగు దల కేవలం మార్కెట్ పరిణామం కాదు; అదొక వ్యవస్థాగత హెచ్చరిక. మానవ మూలధనం, ఆర్థిక అవగాహన, సామాజిక సంస్కరణలే నిజమైన సంపద అని గుర్తించడమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం.

# తిరుమల లడ్డూ కల్తీ గురించి ప్రజలకు వాస్తవాలు తెలియాలి

(మొదటి పేజీ తరువాయి)

లేవని అన్నారు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుణ్ణి క్షమాపణ కోరకుంటే మట్టి కరిసిపోతారని మండిపడ్డారు. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టమని ఆయన హెచ్చరించారు. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నామన్నారు.

ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పిందన్నారు. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నామని తెలిపారు. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నామన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే వాస్తవాలు బయటపెడుతున్నామని తెలిపారు. వైసీపీ హయాంలో పెద్ద ఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఏ చర్యా లేదని పవన్‌కల్యాణ్ విమర్శించారు.

అన్యమతస్థులను పెంచే కుట్ర: కల్తీ లడ్డూ వ్యవహారంలో సాక్షి పేపర్ రిపోర్ట్ ఆధారంగా తమకు తామే వైఎస్సార్సీపీ క్లీన్ చిట్ ఇచ్చుకోవటం దుర్మార్గమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ధ్వజమెత్తారు. అన్యమతస్థుల ప్రాబల్యం పెంచి దానిని ఓటు బ్యాంకుగా మార్చుకునే కుట్రకు వైఎస్సార్సీపీ తెరలేపిందని ఆయన ఆరోపించారు. అన్యమతస్థుల ప్రాబల్యం వైఎస్సార్సీపీ పెంచే కుట్రలను రాజీలేకుండా కూటమి ప్రభుత్వం అడ్డుకుంటోందని తెలిపారు. సింథటిక్ నెయ్యితో రూ. 250 కోట్లు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అన్ని దేవాలయాల పవిత్రతను కాపాడటంతోపాటు హైందవుల మనోభావాలు దెబ్బతినకుండా ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రజల విశ్వాసం కాపాడేందుకు కలసి కట్టుగా పోరాడతామని మాధవ్ స్పష్టంచేశారు.

అప్పుడే కల్తీకి బీజం: తిరుమల లడ్డూ కల్తీ గత పాలకులు తెలిసి చేసిన నేరమని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. 2022లో వైసీపీ హయాంలోనే సీఎఫ్టీఆర్ఐ నివేదిక లడ్డూలో కల్తీ జరుగుతోందని నిర్ధారించినా నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నివేదికను తొక్కి పెట్టి కల్తీని 2024 వరకూ కొనసాగించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పరీక్ష చేయించిన ఎన్డీడీబీ ల్యాబ్ లడ్డూ కల్తీపై ఎలాంటి నివేదిక ఇచ్చిందో ఆ తరహా నివేదికే సీఎఫ్టీఆర్ఐ సంస్థ 2022లోనే వైసీపీ ప్రభుత్వానికి ఇచ్చిందని గుర్తు చేశారు.

నెయ్యి అని పిలవబడే రసాయన పదార్థం తయారు చేశారు తప్ప నెయ్యే లేదన్నది నివేదికల్లో తేలిందని వెల్లడించారు. 2019లో నెయ్యి కొనుగోలు టెండర్లలో ఉన్న నిబంధనలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం సడలించటంతోనే కల్తీకి బీజం పడిందని మంత్రి వివరించారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసే విధానానికి ఊతమిచ్చేలా నిబంధనలు మార్చేశారన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న నెయ్యి టెండర్లలో పాల్గొనే సంస్థలతో ఆర్థిక లావాదేవీల చర్చలు జరిపారని అన్నారు. కోట్లాది మంది వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలతో ముడిపడిఉన్న వాస్తవాలు ప్రజల ముందు పెడుతున్నామని తెలిపారు. పవిత్రమైన శ్రీవారి లడ్డూ నాణ్యతపై గత ప్రభుత్వ హయాంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆర్గానిక్ నెయ్యి వల్ల లడ్డూ అలానే ఉంటుందని మభ్యపెట్టారని దుయ్యబట్టారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల పవిత్రత కాపాడేందుకు సీఎం చంద్రబాబు ప్రక్షాళన చేపట్టారన్నారు. లడ్డూకు సరఫరా అయ్యే నెయ్యి శాంపిల్స్ ఎన్డీడీబీ ల్యాబ్ పంపితే విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూశాయన్నారు. నెయ్యి కల్తీ జరిగిందని నిర్ధారించటంతోపాటు జంతు కొవ్వు అవశేషాలు ఉన్నట్లు ఎన్డీడీబీ ల్యాబ్ నిర్ధారించిందని తెలిపారు. వెంకటేశ్వర స్వామి భక్తుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వాస్తవాలను ఆనాడే ప్రజల ముందు పెట్టారని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తు చేశారు.

ఎన్డీఆర్ఐ నివేదిక ఆధారంగా వైసీపీ వాళ్లు తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. జంతు కొవ్వు అవశేషాలు ఉన్నాయో లేదో నిర్ధారిశీచే వ్యవస్థ తమ వద్ద లేదని ఎన్డీఆర్ఐ సంస్థ తమ నివేదికలో స్పష్టం చేసిందని తెలిపారు. కల్తీ లడ్డూలో దోషులుగా ఉన్న ఇద్దరు వ్యక్తులు ఎన్డీఆర్ఐలో కూడా పనిచేస్తున్నారన్నారు. నెయ్యి నాణ్యత పరిశీలించే ఇన్స్పెక్షన్ కమిటీలో ఉన్న ఇద్దరు వ్యక్తులే ఎన్డీఆర్ఐలోనూ ఉండటం గమనార్హమని పయ్యావుల కేశవ్ అన్నారు.

# తిరుమల పవిత్రత దెబ్బతీసేలా వ్యవహరించారు

(మొదటి పేజీ తరువాయి)

పంపిందని, దోషులను అన్నివిధాలుగా శిక్షిస్తామన్నారు. ఏకసభ్య కమిషన్ వేసి అన్ని పరిశీలిస్తామని, అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తామని స్పష్టం చేశారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే మీ ఆటలు సాగవని హెచ్చరించారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు.

అన్ని ఆధారాలు ప్రజల ముందు ఉంచుతామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ తప్పును ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు. మహాపాపం చేసిన వ్యక్తులను శిక్షించాల్సిందేనని చంద్రబాబు వెల్లడించారు.

# క్షమాపణ అడగకుండా ఎదురుదాడి

(మొదటి పేజీ తరువాయి)

అడ్డుకుంటోందని తెలిపారు. సింథటిక్ నెయ్యితో రూ. 250 కోట్లు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అన్ని దేవాలయాల పవిత్రతను కాపాడటంతోపాటు హైందవుల మనోభావాలు దెబ్బతినకుండా ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రజల విశ్వాసం కాపాడేందుకు కలసి కట్టుగా పోరాడతామని మాధవ్ స్పష్టంచేశారు.

### తెలిసినా కల్తీ కొనసాగించారు:

తిరుమల లడ్డూ కల్తీ గత పాలకులు తెలిసి చేసిన నేరమని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. 2022లో వైసీపీ హయాంలోనే సీఎఫ్టీఆర్ఐ నివేదిక లడ్డూలో కల్తీ జరుగుతోందని నిర్ధారించినా నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి నివేదికను తొక్కి పెట్టి కల్తీని 2024 వరకూ కొనసాగించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పరీక్ష చేయించిన ఎన్డీడీబీ ల్యాబ్ లడ్డూ కల్తీపై ఎలాంటి నివేదిక ఇచ్చిందో ఆ తరహా నివేదికే సీఎఫ్టీఆర్ఐ సంస్థ 2022లోనే వైసీపీ ప్రభుత్వానికి ఇచ్చిందని గుర్తు చేశారు.

నెయ్యి అని పిలవబడే రసాయన పదార్థం తయారు చేశారు తప్ప నెయ్యే లేదన్నది నివేదికల్లో తేలిందని వెల్లడించారు. 2019లో నెయ్యి కొనుగోలు టెండర్లలో ఉన్న నిబంధనలను వైసీపీ ప్రభుత్వం సడలించటంతోనే కల్తీకి బీజం పడిందని మంత్రి వివరించారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసే విధానానికి ఊతమిచ్చేలా నిబంధనలు మార్చేశారన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న నెయ్యి టెండర్లలో పాల్గొనే సంస్థలతో ఆర్థిక లావాదేవీల చర్చలు జరిపారని అన్నారు. కోట్లాది మంది వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలతో ముడిపడిఉన్న వాస్తవాలు ప్రజల ముందు పెడుతున్నామని తెలిపారు. పవిత్రమైన శ్రీవారి లడ్డూ నాణ్యతపై గత ప్రభుత్వ హయాంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆర్గానిక్ నెయ్యి వల్ల లడ్డూ అలానే ఉంటుందని మభ్యపెట్టారని దుయ్యబట్టారు.

# రోజుకో ఊరు తిరుగుతూ పెద్ద పులి హడల్..

## మరో మూడు ఆవులను చంపి..



(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. పులి ఎక్కడ ఉందో గుర్తించి బంధించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. దీనికోసం పుణె, దిల్లీ నుంచి నిపుణుల బృందం రాజమహేంద్రవరం చేరుకుంది. పులిని గుర్తిస్తే తుపాకీలో మత్తు ఇంజక్షన్ లోడ్ చేసి షూట్ చేయనున్నారు.

### పులిని పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ బీఎన్ఎన్ మూర్తి తెలిపారు. పులిని ఇబ్బంది పెడితే అది రోజుకో గ్రామంలో సంచరిస్తుందని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. "పుణె నుంచి నిపుణుల బృందం వచ్చింది. ట్రాప్ కెమెరాలు, థర్మల్ డ్రోన్లు, ఆధునిక పరికరాలు వినియోగిస్తున్నాం. ఎక్కడుందో ఖచ్చితంగా గుర్తించి మత్తుమందు ప్రయోగించి సురక్షితంగా పట్టుకుంటాం. జాతీయ పులుల సంరక్షణ అనుమతులు కూడా లభించాయి"అని తెలిపారు.

# రోడ్లకు నిధులు మంజూరు చేయడంపై

# కూటమి నేతలు హర్షం

## ఎమ్మెల్యే రాజు కృషితోనే రోడ్ల అభివృద్ధి




బుచ్చియ్యపేట,విలేకరి:

మండలంలోని ప్రధాన రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు నిధులు మంజూరు.చేయడం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం కోమాళ్ళపూడిలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని అభినందించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉన్న రహదారులను దశలవారీగా అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే ప్రణాళిక రూపొందించారని వారు తెలిపారు.

మొదటి విడతగా 38.1 కి.మీ. మేర రహదారులను అభివృద్ధి చేసేందుకు రూ.11.61 కోట్లు మంజూరు చేయించారన్నారు.వీటికి టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు చేపడతారన్నారు.చోడవరం నుంచి తిమ్మనపాలెం మీదుగా బుచ్చెయ్యపేట మండలం కె.బి రోడ్డుకు రూ.2.35 కోట్లుతో 9.8 కి.మీ. మేర అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.తిమ్మనపాలెం నుంచి ఆర్ఈసీ రహదారి వయా పోలేపల్లి, మట్టవానిపాలెం వెళ్లే 9కి.మీ రహదారికి రూ.2.76 కోట్లు, కశింకోట-బంగారుమెట్ట రహదారి నుంచి ఆర్ఈసీ రహదారి వయా పెదమదీనా, గున్నెంపూడి వెళ్లే 9.2కి.మీ. రహదారిని 1.6 కోట్లతో అభివృద్ధి చేస్తారని ఆయన చెప్పారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాజుకికృతజ్ఞతలు తెలిపారు.మండల టీడీపీ అధ్యక్షుడు ఎంవీవీ సత్యనారాయణ, పిఏసీఎస్ అధ్యక్షుడు డొంకిన అప్పలనాయుడు, ఏపీ గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ సిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి, మండల ఎంపీటీసీ లు ఫోరమ్ అధ్యక్షులు దేవర అప్పారావు, వడ్డాది టీడీపీ సీనియర్ నాయకులు దొండా గిరిబాబు, సయ్యపురెడ్డి శ్రీనివాస్,మండల తెలుగు యువత అధ్యక్షుడు సింగపల్లి రమేష్, తుమ్మపాల కన్నం నాయుడు, తదితరులు పాల్గొన్నారు .

# జిల్లా ఆర్గనైజింగ్ టిడిపి కార్యదర్శిగా ఉండూరు




మాడుగుల విలేకరి

అనకాపల్లి జిల్లా పార్టీ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం అనకాపల్లి పెంటకోట కళ్యాణ మండపం వద్ద గౌరవ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు అధ్యక్షతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజవర్గానికి మాడుగుల మండలం పొంగలిపాక గ్రామం కింతల పిఏసిఎస్ చైర్ పర్సన్ ఉండూరు దేముడుకి జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ పటిష్టత కోసం కమిటీ సభ్యులు అందరూ బాధ్యత తీసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి దాడి వీరభద్ర రావు ఎమ్మెల్సీ చిరంజీవి మాస్టారు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిసి కుమార్ , గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర , పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి , మాజీ ఎంపీ పప్పల చలపతిరావు , ఎక్స్ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ , ఎక్స్ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ , డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, దాడి రత్నాకరు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల అప్పలరాజు , పెద్దిరు జలాశై చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు , మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు పుప్పాల రమేష్, క్లస్టర్ ఇన్చార్జిలు బీ సెట్ విజయలక్ష్మి, మజ్జి లక్ష్మీరావు, వడ్డీ రాజ్ కుమార్, పొంగలిపాక ఎంపీటీసీ మై చర్ల సన్యాసిరావు, సర్పంచు నాయన సత్యనారాయణ, మజ్జి బాబ్జి, సచ్చివరం సర్పంచ్ సూర్యనారాయణ, వమ్మలి సర్పంచ్ నాయుడు, ఎన్నంశెట్టి సత్తిబాబు సంతోష్, సాగరం ఎక్స్ సర్పంచ్ బుద్ధల రమణ, పొంగలిపాక గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కిసాన్ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా గొంతిన



బుచ్చయ్య పేట్, విలేకరి :

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గా వడ్డాది గ్రామానికి చెందిన గొంతిన ఈశ్వరరావును నియమించారు.ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు నియామకపు పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు.అదే విధంగా మండలంలోని విజయ రామరాజుపేటకు చెందిన శరగడం వెంకటరావును కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించారు. పార్టీ తనపై ఉన్న నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందున తన బాధ్యత మరింత పెరిగిందని ఆయన అన్నారు. కాగా వెంకటరావుకు,ఈశ్వరరావుకి పలువులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# పిఏసిఎస్ పర్సన్ ఇన్ఛార్జుల పదవీకాలం 6 నెలలు పొడిగింపు

బుచ్చియ్యపేట,విలేకరి :

ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పర్సన్ ఇన్ఛార్జ్ ల పదవీకాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గత నెల 31తో వీరి పదవీకాలం ముగిసింది.మళ్లీ పాతవారినే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



వడ్డాదికి దొండా నరేశ్, విజయరామరాజుపేటకు దొడ్డి కిషోర్, బంగారుమెట్టకు దొండా శ్రీను,పొట్టి దొరపాలెంకి విరోధి సత్తిబాబు, బుచ్చయ్యపేటకు డొంకిన అప్పలనాయుడు, తురకలపూడికి కోట సత్యనారాయణలను కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జూలై నెలాఖరు వరకు వీరి పదవీకాలం కొనసాగనుంది. దీనికి సంబంధించిన జీఓ నం. 60 ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వడ్డాది చైర్ పర్సన్ నరేస్ మాట్లాడుతూ.. తమకు మరోసారి అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి,చోడవరం నియోజకవర్గ కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డు సెల్ కన్వీనర్‌గా

# సత్యనారాయణ నియామకం

నర్సీపట్నం ( ప్రతినిధి):

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డు సెల్ కన్వీనర్‌గా గొంప సత్యనారాయణను నియమించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీలో తనకు అవకాశం కల్పించిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సరిగడం శంకరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావుతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కుమారస్వామి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు, బీజేపీ ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్‌కుమార్‌లకు ప్రత్యేక కఅతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

నర్సీపట్నం ( ప్రతినిధి):

**ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలని అనకాపల్లి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి.శివ కోరారు. నర్సీపట్నం లో పేయింటింగ్ కార్మికులకు గురువారం సమ్మె కరపత్రాలు పంపిణీ చేశారు.**

ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్స్ అమలు కావడం వల్ల భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం రద్దు అయిందన్నారు. ఫలితంగా, దేశవ్యాప్తంగా లక్షలాది కార్మికులు పథకాలకు దూరమయ్యారన్నారు. సమస్యల సాధన కోసం 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



నినాదం
నిఖార్సైన జర్నలిజం

## అక్రమంగా తరలిస్తున్న 50 కేజీల గంజాయి పట్టివేత



నర్సీపట్నం ꣹ (ప్రతినిధి): ఏజెన్సీ ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న 50 కేజీల గంజాయిని పట్టుకున్నామని నర్సీపట్నం డీఎస్పీ పీ.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ గంజాయి కేసు వివరాలను వెల్లడించారు. కృష్ణదేవిపేట ఎస్సై రుషికేశ్వరరావుకు ముందుగా అందిన సమాచారం మేరకు గురువారం ఉదయం పల్లావూరు చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టారన్నారు. ఈ నేపథ్యంలో ఒక కారులో 50 కేజీల గంజాయిని పట్టుకున్నారన్నారు. రాజఒమ్మంగికి చెందిన గంటిమల్ల రాజుకుమార్‌తో పాటు అభినేష్ మునియప్పన్, మెరిపో కిశోర్, గంటిమల్ల లోవరాజు, చెన్నాడ ప్రవీణ్‌కుమార్, మెరిపో లావణ్య, మెరిపో విజయ్ కుమార్‌లను అరెస్టు చేశామన్నారు. గంటిమల్ల రాజుకుమార్‌పై ఇప్పటికే 14 కేసులు ఉన్నాయన్నారు. వీరి వద్ద నుంచి ఒక కారు, 3 స్కూటీలు, 7 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, కృష్ణదేవిపేట ఎస్సై రుషికేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ మహిళల అండర్-19 జట్టుకు కోచ్‌గా కృష్ణవేణి




నర్సీపట్నం ప్రతినిధి): 69వ జాతీయ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ టోర్నమెంట్‌కు ఆంధ్రప్రదేశ్ మహిళల అండర్-19 జట్టు కోచ్‌గా కోలుకుల కృష్ణవేణిని ఎంపిక చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న ఈ ప్రతిష్మాత్మక పోటీల్లో ఆమె ఏపీ జట్టుకు నాయకత్వం వహించనున్నారు. ప్రస్తుతం ఒంగోలులో ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణవేణి జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు కోచ్‌గా వెళ్లడం గర్వకారణమని నింజాస్ అకాడమీ డైరెక్టర్ వెలగా నారాయణరావు, అకాడమీ సభ్యులు సుతాపల్లి శ్రీకాంత్, సుతాపల్లి శ్రావణ్, వెలగా జగన్నాద్‌లు ఆమెను పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. మహిళా బాక్సింగ్‌కు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో మహిళా కోచ్‌ను జాతీయ స్థాయి పోటీలకు పంపడం ప్రశంసనీయమని శాప్ కోచ్ అబ్బు, సీనియర్ కోచ్ శేఖర్, మాజీ ఆర్మీ కోచ్ సన్యాసిరావు పేర్కొన్నారు. దూర ప్రాంతాలకు కూడా మహిళా కోచ్‌లు వెళ్లడం వల్ల తల్లిదండ్రుల్లో క్రీడలపై మరింత నమ్మకం, ఆసక్తి పెరుగుతోందని వారు తెలిపారు.

## 40 గంటల తర్వాత.. ముంబయి-పుణె ఎక్స్‌ప్రెస్‌వేపై ట్రాఫిక్ క్లియర్..!

**దిల్లీ: దాదాపు 40 గంటలుగా మహిళలు, చిన్నారులతో సహా వేలమంది ప్రయాణికులు తిండీతిప్పలు లేకుండా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. గ్యాస్ ట్యాంకర్ బోల్తా పడిన నేపథ్యంలో ముంబయి- పుణె ఎక్స్‌ప్రెస్ వేపై వాహనాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. తాజాగా అధికారులు గ్యాస్ ట్యాంకర్‌ను తొలగించగా.. వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.**

మహారాష్ట్రలోని రాయ్‌గడ్ జిల్లా అదోషీ టన్నెల్ సమీపంలో ఓ ట్యాంకర్ బోల్తా పడింది. దానినుంచి ప్రమాదకరమైన గ్యాస్ లీకవుతుండటంతో అప్రమత్తమైన అధికారులు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. దీంతో పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. అనేక గంటలు కృషి చేసి.. గురువారం తెల్లవారుజామున గ్యాస్ ట్యాంకర్‌ను అక్కడినుంచి తొలగించారు. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయని ఎక్స్‌ప్రెస్‌వే కంట్రోల్ రూమ్ అధికారులు తెలిపారు. పూర్తిగా ట్రాఫిక్ క్లియర్ అయ్యేందుకు మరికొన్ని గంటల సమయం పడుతోందన్నారు.



### ఆహారం, టాయిలెట్లు లేక ఇబ్బందులు..

ట్రాఫిక్ జామ్ నేపథ్యంలో వేలాదిమంది ప్రయాణికులు రోడ్లపై పడిగాపులు కాశారు. ఇందులో కొందరు వైద్యచికిత్స కోసం ప్రయాణిస్తున్నవారు కూడా ఉండటం గమనార్హం. ఆహారం, టాయిలెట్లు లేక చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు సామాజిక మాధ్యమాల వేదికగా తమ ఇబ్బందులను తెలియజేశారు. ఈ క్రమంలో స్థానిక పోలీసులు కొంతమంది వాహనదారులకు నీరు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

## ఎన్నికలకు ముందు 'ఉచిత' హామీలపై పిల్.. విచారణకు సుప్రీం అంగీకారం

**ఢిల్లీ : ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు ఎక్కువగా ఉచితాల వైపే దృష్టిసారిస్తాయి. ఈ ఉచిత హామీలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో పిల్ దాఖలైంది. తాజాగా దాన్ని విచారించేందుకు అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది.**



న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ ఈ పిల్‌ను దాఖలు చేశారు. అందులో ఎన్నికలకు ముందు అసంబద్ధమైన 'ఉచిత' హామీలు ఇచ్చే రాజకీయ పార్టీల గుర్తులు, వాటి రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయాలని ఆయన కోరారు. తన పిల్‌పై 2022లోనే కేంద్రం, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ అయ్యాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం దృష్టికి పిటిషనర్ తీసుకెళ్లారు. దీనిపై త్వరగా విచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు ఓటర్లను ప్రభావితం చేస్తాయని.. ఇది ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను దెబ్బతీస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఓ చట్టాన్ని రూపొందించేలా కేంద్రాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరారు. ధర్మాసనం దీన్ని తీవ్రమైన సమస్యగా పేర్కొంటూ.. దీనిపై మార్చి చివరిలో విచారణ జరిపేందుకు అంగీకరించింది.

## ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

### 'సర్'ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో స్వయంగా వాదించిన మమత

**దిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై జోక్యం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని సుప్రీంకోర్టుకు ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారని, అర్హులైన ప్రజలను ఓటర్ల జాబితాల్లో చేర్చడం లేదని ఆరోపించారు. సర్ కసరత్తును వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోర్టులో బుధవారం ఆమె స్వయంగా వాదనలు వినిపించారు.**

ఈ ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మల్యాబాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలి కూడా సభ్యులుగా ఉన్నారు. ఎన్నికల సంఘానికి ఇప్పటికే ఆరు లేఖలు రాశానని, తమకు ఎక్కడా న్యాయం జరగలేదని త్రిసభ్య ధర్మాసనానికి మమతా బెనర్జీ తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయం చేయాలని అభ్యర్థించారు. సర్ కసరత్తును భాజపా పాలిత అస్సాంలో ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. వాదనల అనంతరం ఎన్నికల సంఘంతో పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్య ఎన్నికల అధికారికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 9వ తేదీకల్లా సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ అదే రోజుకు కేసు విచారణను వాయిదా వేసింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్‌దివాన్ కూడా వాదనలు వినిపించారు.



# అంతరిక్షంలో డేటా సెంటర్లు..

## 10లక్షల ఉపగ్రహాలు: మస్క్ కొత్త ప్లాన్

ఢిల్లీ: ప్రపంచ అపర కుబేరుడు, టెస్లా, స్పేస్ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం కొత్త ప్రణాళికలను ప్రకటించారు. అంతరిక్షంలో డేటా సెంటర్లు ఏర్పాటుచేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఇక, కక్ష్యలోకి 10 లక్షల ఉపగ్రహాలను పంపడమే తన లక్ష్యమని మస్క్ వెల్లడించారు.




ఈ ప్రణాళికలకు ఆర్థిక సహకారం కోసం ఇటీవల స్పేస్ఎక్స్ సంస్థలో తన ఏఐ వ్యాపారాన్ని విలీనం చేశారు. ఈ రెండింటితో కలిసి ఏర్పాటైన సంస్థ త్వరలోనే ఐపీఓకు వెళ్లనున్నట్లు ప్రకటించారు. "ప్రస్తుతం అందుబాటులో ఉన్న కృత్రిమ మేధ వ్యవస్థలకు పెద్ద మొత్తంలో విద్యుత్, కూలింగ్ సిస్టమ్స్ అవసరం. ఇవి భూమిపైన పెద్ద సంఖ్యలో డేటా సెంటర్లపై ఆధారపడి పని చేస్తున్నాయి. భవిష్యత్తులో ఏఐ వినియోగం మరింత పెరిగిన తర్వాత ఈ డేటా సెంటర్లు సరిపోవు. సుదీర్ఘకాలంలో దీనికి అంతరిక్ష ఆధారిత ఏఐ ఒక్కటే పరిష్కారం. అందుకే అంతరిక్షంలో డేటా సెంటర్లను ఏర్పాటుచేయాలనుకుంటున్నా. సౌరశక్తితో వాటికి విద్యుత్ సరఫరా అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నా. ఇక, అంతరిక్ష ఆధారిత డేటా సెంటర్లకు పెద్దసంఖ్యలో శాటిలైట్లు అవసరం. అందుకే కక్ష్యలోకి 10 లక్షల ఉపగ్రహాలు పంపిస్తాం" అని మస్క్ వివరించారు.

అయితే, మస్క్ ప్రణాళికలకు సాంకేతికంగా, ఆర్థికంగా సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చాట్‌బాట్లు, ఇతర ఏఐ టూల్స్‌ను నిర్వహించడం కోసం అంతరిక్షం నుంచి సౌరశక్తిని తీసుకోవడం వల్ల పవర్‌గ్రిడ్‌లపై ఒత్తిడికి తగ్గినప్పటికీ.. ఇందుకు కొన్ని సమస్యలు లేకపోలేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. డేటా సెంటర్లు పెద్ద మొత్తంలో వేడిని ఉత్పత్తి చేస్తాయని, దీంతో భూమ్మీదతో పోలిస్తే అంతరిక్షంలో కంప్యూటర్ చిప్‌లు మరింత వేగంగా ఓవర్‌హీట్ అవుతాయని హెచ్చరిస్తున్నారు.

ఇక, ఉపగ్రహాల సంఖ్య పెరిగితే మరో సమస్య ఎదురవుతుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కక్ష్యలో ఏదైనా ఉపగ్రహం విఫలమైతే అది ఇతర శాటిలైట్లను ఢీకొట్టే ప్రమాదం ఉంటుంది. ఇప్పటికే స్టార్‌లింక్‌కు చెందిన దాదాపు 10వేల ఉపగ్రహాలు కక్ష్యలో తిరుగుతున్నాయి. ఇప్పుడు 10లక్షల శాటిలైట్లు ప్రయోగిస్తే.. అప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం మరింత ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

# మోదీపై దాడికి ప్లాన్..!

## లోక్‌సభ వర్గాలు



ఢిల్లీ : ప్రధాని మోదీపై దాడికి ప్లాన్ జరిగినట్లు తెలుస్తోంది. లోక్‌సభలో మోదీ ని చుట్టుముట్టి దాడి చేసేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేసినట్లు సమాచారం రావడంతోనే సభ వాయిదా వేసినట్లు లోక్‌సభ వర్గాలు వెల్లడించాయి. దాంతో ఆయన ప్రసంగం లేకుండా.. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని లోక్‌సభ గురువారం ఆమోదించింది. "ఈ తీర్మానంపై ప్రధాని మోదీ మాట్లాడకపోవడం అరుదైన అంశం. ఈ సభలో మోదీని చుట్టుముట్టి దాడి చేసేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేసినట్లు పక్కా సమాచారం వచ్చింది. అందుకోసమే మహిళా ఎంపీలను పంపారు. ప్రసంగించేందుకు మోదీ అందుబాటులోనే ఉన్నప్పటికీ.. ఈ సమాచారంతో బుధవారం సభను వాయిదా వేయాలని స్పీకర్ నిర్ణయించారు" అని లోక్‌సభ వర్గాలు పేర్కొన్నట్లు ఓ ఆంగ్ల మీడియా సంస్థ వెల్లడించింది.

లద్దాఖ్ ఘర్షణపై భారత సైన్యం మాజీ అధిపతి నరవణె రాసిన పుస్తకం గురించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రస్తావించడంతో సభలో గందరగోళ వాతావరణం కొనసాగుతోంది. మరోవైపు, నిన్న అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ విపక్ష మహిళా ఎంపీలు ప్రధాని స్థానం వద్దకు బ్యానర్లతో వెళ్లేందుకు సిద్ధమైన సమయంలో సభ వాయిదాపడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సభలో మోదీ లేరు.

# వాషింగ్టన్ పోస్ట్ లేఆఫ్‌లు..

## ఉద్యోగం కోల్పోయిన శశిథరూర్ కుమారుడు ఇషాన్

ఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కుమారుడు ఇషాన్ థరూర్ ఉద్యోగం కోల్పోయారు. తాజాగా వాషింగ్టన్ పోస్ట్ పత్రిక లేఆఫ్ ఇచ్చిన వారిలో ఆయన కూడా ఉన్నారు. వ్యయభారాన్ని తగ్గించుకునేందుకు చేపట్టిన పునర్‌వ్యవస్థీకరణ చర్యల్లో భాగంగా.. మొత్తం ఉద్యోగాల్లో మూడో వంతు సిబ్బందికి ఈ సంస్థ కోత పెట్టింది. సీనియర్ ఇంటర్నేషనల్ అఫైర్స్ కాలమిస్ట్‌గా పనిచేసిన ఇషాన్.. ఈ లేఆఫ్‌లపై ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.



"వాషింగ్టన్ పోస్ట్ లేఆఫ్‌లలో నాతో పాటు అంతర్జాతీయ వ్యవహారాలు చూసే పలువురు సిబ్బంది ఉద్యోగాలు కోల్పోయారు. 12 ఏళ్లుగా నేను ఈ సంస్థలోనే పని చేస్తున్నాను. ఎంతోమంది అద్భుతమైన వ్యక్తులతో కలిసి పనిచేశాను. ఇప్పుడు ఈ పరిణామం తీవ్రంగా బాధిస్తోంది" అని రాసుకొచ్చారు. ప్రపంచ వ్యవహారాలను అందులో అమెరికా పాత్రను పాఠకులు సమగ్రంగా అర్థం చేసుకునే లక్ష్యంతో 2017లో వరల్డ్ వ్యూ కాలమ్‌ను ఆవిష్కరించిన అంశాన్ని గుర్తుచేసుకున్నారు. దానిని ఆదరించిన సబ్‌స్క్రైబర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. న్యూస్‌రూమ్‌ను, వాషింగ్టన్ పోస్ట్ నినాదం ఉన్న పోస్టర్‌ను షేర్ చేశారు. దానికి ఇదొక చెడ్డరోజు అనే వ్యాఖ్యను జోడించారు.

ఫారిన్ బ్యూరోలు, స్థానిక రిపోర్టింగ్ బృందాలు, స్పోర్ట్స్ డెస్క్, బిజినెస్ విభాగంలోని ఉద్యోగాలపై ఈ లేఆఫ్‌ల ప్రభావం పడింది. దీంతో దాని అంతర్జాతీయ కవరేజ్‌పై ప్రభావం పడనుంది. ఈ వార్తా పత్రికను స్టిల్సన్ హచిన్స్ స్థాపించారు. 2013లో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ దీనిని సొంతం చేసుకున్నారు.

# ఒడిశా విద్యార్థిని ఆవిష్కరణ





కటక్: హృద్రోగ సంబంధ అత్యవసర పరిస్థితిని ముందే పసిగట్టి హెచ్చరిక జారీ చేసే ఒక వినూత్న సాధనాన్ని దేబాశ్రితా దాస్ అనే విద్యార్థిని రూపొందించారు. ఆమె ఇక్కడి రావెన్ షా విశ్వవిద్యాలయంలో ఐటీ విభాగంలో మూడో సంవత్సరం చదువుతున్నారు. కృత్రిమ మేధ సాయంతో పనిచేసే ఈ హృదయ రక్షక సాధనం ఒక మాస్క్‌లా ఉంటుందని, ఇది గుండె పోటు రావడానికి 30 నిమిషాల ముందే రోగిని అప్రమత్తం చేస్తుందని దేబాశ్రిత విశదీకరించారు. ఈ సాధనాన్ని తాకడం ద్వారా ఉత్తేజితం చేయవచ్చు. ఇది రోగిని హెచ్చరించడంతోపాటు అతని కుటుంబ సభ్యులు, డాక్టర్లు, అంబులెన్స్ సర్వీసును కూడా అప్రమత్తం చేస్తుంది. తద్వారా సత్వరం చికిత్స చేపట్టేందుకు వీలు కల్పిస్తుంది. ఈ సాధనం తక్షణం రోగికి ఆక్సిజన్ అందేలా చేస్తుంది. ఈ కారణంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. హార్ట్ గార్డ్‌ను రూపొందించేందుకు ఆమె రెండేళ్లపాటు కష్టపడ్డారు. దీనికి ఐఐటీ బాంబే నుంచి సాంకేతిక సహకారం అందింది. సాధనం ఏమేరకు పనిచేస్తుందన్న విషయంపై ప్రాథమిక పరీక్షలు పూర్తయ్యాయి. ఈ పరికరాన్ని పూర్తిగా అభివృద్ధి చేసేందుకు ఇంకా రూ.6 లక్షల వరకూ అవసరమవుతాయని ఆమె తెలిపారు. ఈ సాధనం మార్కెట్‌లోకి విడుదలయ్యాక, దీని ధర రూ.25 వేల వరకూ ఉంటుందని దేబాశ్రిత తెలిపారు.

# నైజీరియాలో ఘోరం.. 200 మంది ఊచకోత..!

నైజీరియా : నైజీరియాలో సాయుధమూక నరమేధం సృష్టించింది. రెండు గ్రామాల్లోని ప్రజలపై దాడులు చేసి.. 200 మందిని అతి దారుణంగా చంపేశారు. పలు ఇళ్లు, దుకాణాలను కూడా తగలబెట్టారు. క్వారా రాష్ట్రంలోని వోరో, నూక అనే రెండు గ్రామాల్లో ఈ దాడులు జరిగాయి. వోరో స్థానిక నాయకుడు సైదు బాబాఅహ్మద్ మాట్లాడుతూ.. ప్రజలను చుట్టుముట్టి, వారి చేతులను వెనక్కి కట్టి ఆ తర్వాత కాల్చి చంపేశారని తెలిపారు.



దాడి సమయంలో కొంతమంది ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారని.. ప్రస్తుతం వారి ఆచూకీ తెలియడం లేదని వెల్లడించారు. తాజా ఘటనకు సంబంధించి స్థానిక మీడియాలో వీడియోలు ప్రసారమయ్యాయి. అందులో వీధుల్లో పెద్దఎత్తున మృతదేహాలు పడి ఉన్నట్లు కన్పించాయి. ఈ దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

అమ్నెస్టి ఇంటర్నేషనల్ మానవ హక్కుల సంఘం ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. దుండగులు దాదాపు ఐదు నెలల నుంచి గ్రామస్థులకు హెచ్చరిక లేఖలు పంపుతున్నారని.. అయినా భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని మండిపడింది. ఇటీవల నైజీరియా సైన్యం ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఆపరేషన్లు నిర్వహించి 150 మందిని మట్టుబెట్టింది. ఈ సైనిక చర్యకు ప్రతిస్పందనగానే తాజా దాడులు జరిగాయని క్వారా గవర్నర్ అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. దీన్ని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఇదిలాఉండగా.. కాట్సినా రాష్ట్రంలో కూడా దుండగులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక పోలీసులు తెలిపారు.



# మోహన్ బాబు వర్సిటీలో
# సినిమా తరహా శిక్షలు

**నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగలా పీక్కుతింటున్న తీరు వెలుగు చూసింది. తను పేదలకు ఉచిత విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు.**

ఎడిటోరియల్

నిజానికి కార్పోరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇపరిడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందల మంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళ మిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతి లోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెపరికోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి.

దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం.వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్శిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. విద్యార్థులకు అండగా ఉన్నామని నిరూపించాలి.

## కల్తీనెయ్యి..లడ్డూ గట్టిదనం గురించి ప్రశ్నిస్తే
# ఆర్గానిక్ నెయ్యి పేరుతో బురిడీ కొట్టించారు

### తిరుమల కల్తీపై మరోమారు మంత్రి పయ్యావుల విమర్శలు

శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. కల్తీ జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన అమరాతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కటీ తెలిసే జరిగింది. తెలియక కాదు... సీఎఫ్టీఆర్ఐ కూడా మరో నివేదిక ఇచ్చింది. బెటాసిస్టో స్టిరారు దీనిలో ఉన్నట్లు పేర్కొంది. ఇంత తెలిసిన తర్వాత కూడా టీటీడీ మాజీ చైర్మన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. 60 లక్షల లీటర్ల కల్తీ నెయ్యి సరఫరా చేశారు, రూ.234 కోట్లు దుర్వినియోగమైంది' అని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. చిన్న అప్పన్న బోలేబాబా డెయిరీ దగ్గరకు వెళ్లి ఈ టెండర్ ఇవ్వాలని కోరారని.. వారు అంగీకరించలేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. 'వారిని బ్లాక లిస్ట్‌లో పెట్టారు. తర్వాత కూడా వారి సంస్థను తీసుకోవడం కుదరదని.. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేయించారు. కిలోకు రూ.35లు నష్టానికి వారు సరఫరా చేశారు. ఇది వారికి ఎలా సాధ్యమైందో ఆలోచించాలి. రూ.320లకు నెయ్యి ఎలా ఇచ్చారు... బోలే బాబా అనే సంస్థ నెయ్యి



అని పిలువబడే నెయ్యిని తయారు చేశారు. ఫామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను నెయ్యి వాసన వచ్చేలా, రంగువచ్చేలా తయారు చేశారు. బోలేబాబాలో పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వీపర్లు, వాచ్‌మెన్‌లు కాకుండా ఆరుగురు ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# బాల్యం నుండే అవగాహన..
# హక్కుల దిశగా ప్రయాణం!

### ఋతుక్రమ విద్యపై కొత్త ఆశలు - సుప్రీం కోర్టు చారిత్రాత్మక మలుపు

**భారత అత్యున్నత న్యాయస్థానం ఋతుక్రమ ఆరోగ్యాన్ని ఒక ప్రాథమిక హక్కుగా ప్రకటించి, దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉచిత శానిటరీ సౌకర్యాలను కల్పించాలని ఆదేశించినప్పుడు, అది కేవలం ఒక సాధారణ తీర్పుగా మాత్రమే మిగిలిపోలేదు. దశాబ్దాలుగా సామాజిక వివక్షకు గురవుతున్న కోట్లాది మంది పౌరుల పట్ల జరుగుతున్న ఒక దీర్ఘకాలిక అన్యాయాన్ని సరిదిద్దే దిశగా ఇది ఒక నైతిక హెచ్చరికగా నిలిచింది. చాలా కాలంగా మన సమాజంలో ఋతుక్రమం అనేది కేవలం ఒక వ్యక్తిగత ఇబ్బందిగా, రహస్యంగా ఉంచాల్సిన అపరాధంగా, లేదా పారిశుద్ధ్యానికి సంబంధించిన అంశంగా మాత్రమే పరిగణించబడింది. కొన్ని సందర్భాల్లో ఇది కేవలం దాన ధర్మంగా లేదా సేవా కార్యక్రమంగా చూడబడింది. కానీ, ఈ చారిత్రాత్మక తీర్పు ద్వారా ఇది రాజ్యాంగంలోని 21వ అధికరణం కింద ప్రతి వ్యక్తికి లభించే గౌరవం, శారీరక స్వయంప్రతిపత్తి మరియు సమాన అవకాశాలకు సంబంధించిన ప్రాథమిక హక్కు అని స్పష్టమైంది. ఈ చట్టపరమైన గుర్తింపు ఎంత గొప్పదైనప్పటికీ, అసలైన పరీక్ష ఈ తీర్పును సామాన్య ప్రజల దైనందిన జీవితాల్లో వాస్తవిక మార్పుగా మార్చడంలోనే దాగి ఉంది.**




భారతదేశం వంటి విశాలమైన దేశంలో ఋతుక్రమం అనేది వందల మిలియన్ల మంది జీవితాలను ప్రభావితం చేసే అంశం. గణాంకాలను పరిశీలిస్తే, మన దేశంలో సుమారు 39.3 కోట్ల మంది ఋతుక్రమం పొందే వ్యక్తులు ఉన్నారు. ఇంత భారీ సంఖ్యలో ఉన్న పౌరుల అవసరాలను తీర్చాలంటే మన ప్రభుత్వ విధానాలు కేవలం తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చేవిగా ఉండకూడదు. అవి హక్కుల ఆధారితమైనవిగా, వ్యవస్థాగతమైనవిగా మరియు సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుపోయేలా ఉండాలి. ఆచరణలో ఈ తీర్పు విజయవంతం కావాలంటే మొదటగా మన సరఫరా వ్యవస్థలో సమూల మార్పులు రావాలి. ప్రస్తుతం పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్ల సరఫరా చాలా తక్కువగా ఉంది. కేవలం ప్యాడ్లు అందించడమే కాకుండా, పునర్వినియోగపరచదగిన మరియు పర్యావరణానికి తక్కువ హాని చేసే ఎంపికలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. ఇటువంటి ఉత్పత్తులను తయారు చేసే చిన్న చిన్న సంస్థలకు మరియు స్టార్టప్‌లకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలు అందించాలి, తద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అందరికీ ఇవి సరసమైన ధరలకే లభిస్తాయి.
ఋతుక్రమ ఆరోగ్యాన్ని కేవలం పారిశుద్ధ్యం అనే ఒక చిన్న పరిధిలో బంధించకూడదు. ఇది ఆరోగ్య వ్యవస్థలు, విద్యా విధానం, కార్మిక చట్టాలు మరియు విపత్తు నిర్వహణ ప్రణాళికల్లో అంతర్భాగం కావాలి. కేవలం ఒకే మంత్రిత్వ శాఖపై భారం వేయకుండా కార్మిక, ఆరోగ్య మరియు విద్యా శాఖల మధ్య పటిష్టమైన సమన్వయం ఏర్పడాలి. తద్వారా క్షేత్రస్థాయిలో అమలును పర్యవేక్షించవచ్చు. దీనికి తోడు, ఋతుక్రమ సంబంధిత రుగ్మతలను గుర్తించడం మరియు వాటికి చికిత్స అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా మారాలి. ముఖ్యంగా పిసిఓఎస్ (PCOS), ఎండోమెట్రియోసిస్ వంటి తీవ్రమైన సమస్యల గురించి అవగాహన కల్పించి, ఆరోగ్య కేంద్రాల ద్వారా తగిన సేవలు అందించాలి. విద్య పరంగా చూస్తే, ఈ అవగాహన అనేది చిన్న వయస్సు నుంచే ప్రారంభం కావాలి. కనీసం ఏడు నుండి ఎనిమిది ఏళ్ల వయస్సు నుంచే బాలబాలికలకు పాఠశాలల్లో ఋతుక్రమ విద్యను బోధించాలి. దీనివల్ల బాలికలు తమ మొదటి ఋతుక్రమం సమయంలో భయాందోళనలకు గురికాకుండా ఉంటారు. బాలురను కూడా ఈ అవగాహనలో భాగస్వాములను చేయడం ద్వారా సమాజంలో నెలకొన్న సిగ్గు మరియు సామాజిక వివక్షను సమూలంగా తొలగించవచ్చు. కేవలం ఉత్పత్తులను అమ్ముకోవడం కోసం చేసే ప్రకటనల కంటే, ప్రవర్తనా మార్పు తీసుకువచ్చే వ్యూహాలను రూపొందించడం అత్యవసరం.
మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే సమ్మిళితత్వం. ఋతుక్రమం పొందే వారందరినీ ఒకే కోణంలో చూడటం సరికాదు. పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, నాన్-బైనరీ వ్యక్తులు మరియు మెనోపాజ్ దశకు చేరుకున్న కార్మికులు——వీరందరికీ భిన్నమైన అవసరాలు ఉంటాయి. ప్రభుత్వం సేకరించే ఏ డేటా అయినా వైకల్యం, కులం మరియు లింగ గుర్తింపు ఆధారంగా విభజించబడి ఉండాలి. అప్పుడే ప్రతి వర్గానికి సరైన న్యాయం జరుగుతుంది. విపత్తుల సమయంలో, అంటే వరదలు వచ్చినప్పుడు లేదా తీవ్రమైన నీటి కొరత ఉన్నప్పుడు, ఋతుక్రమ అవసరాలు అస్సలు పట్టించుకోబడవు. ఇటువంటి అత్యవసర సమయాల్లో కూడా ఋతుక్రమ ఆరోగ్య అవసరాలను విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఒక ప్రాధాన్యత అంశంగా గుర్తించాలి. ఈ మార్పులన్నీ జరగాలంటే పీరియడ్స్ సమస్యను కేవలం 'దానధర్మం' తో పరిష్కరించలేము. దీనికి పటిష్టమైన ప్రజా ఆరోగ్య వ్యవస్థలు, శిక్షణ పొందిన నిపుణులు మరియు చట్టబద్ధమైన హక్కులు అవసరం.
కోర్టు ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు కేవలం ఒక ఆశగా మిగిలిపోకూడదు. పార్లమెంటు దీనిని అమలు చేయదగిన చట్టంగా మార్చాలి. శానిటరీ మౌలిక సదుపాయాలు, నిధుల కేటాయింపు మరియు వివిధ శాఖల జవాబుదారీతనం ఉండేలా చూడాలి. ఋతుక్రమ ఆరోగ్యం అనేది పౌరులు అడుక్కోవాల్సిన దానధర్మం కాదు, అది వారు గర్వంగా క్లెయిమ్ చేయగల హక్కుగా మారాలి. ఋతుక్రమాన్ని గౌరవంగా చూసే, నొప్పికి సరైన చికిత్స లభించే, మరియు ప్రతి పౌరుడి శారీరక స్వయంప్రతిపత్తిని ప్రభుత్వం కాపాడే కొత్త అధ్యాయాన్ని మనం మొదలుపెట్టాలి. అది మనం పౌర సమాజానికి నిలబెట్టుకోవాల్సిన వాగ్దానం. గౌరవప్రదమైన ఋతుక్రమ ఆరోగ్యం అనేది కేవలం ఒక వ్యక్తిగత విషయం కాదు, అది ఒక దేశ గౌరవానికి చిహ్నం. అందుకే ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. న్యాయస్థానం చూపిన మార్గంలో పయనిస్తూ, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే మన ముందున్న అసలైన లక్ష్యం.

**వెంక గారి
భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ
9848559863**



# గజ్వేల్ ఘనత చాటుదాం.. మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపిద్దాం
### మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీష్ రావు పిలుపు


**సిద్దిపేట, ఫిబ్రవరి 5**

కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి ప్రదాత అని గజ్వేల్‌లో బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపించుకోవాలని ఆ పార్టీ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. చెప్పారు. 'కేసీఆర్ రాకముందు గజ్వేల్ ఎట్లుండే.. ఇప□డు ఎట్లుందన్నది ఆలోచించాలన్నారు . మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్‌లో హరీష్‌రావు పర్యటించారు . అక్కడ పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టారు. 'గజ్వేల్‌లో ఎన్నికలు వచ్చాయి. మనకు అన్నం పెట్టిన వాళ్లకు, మనకు పని చేసిన వాళ్లకు, మనల్ని మంచిగా చూసుకున్న వాళ్లకే ఓటేయాలి. సద్దితిన్న రేవు తలవాలి' అని చెప్పారు. ప్రజ్ఞాపూర్-గజ్వేల్ రోడ్డు అప్పుడు ఎట్లుండే.. ఆ రోజు గజ్వేల్ దవాఖాన పందులకు నిలయంగా ఉండేది. ఈ రోజు 250 పడకల ఆసుపత్రి తెచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించింది కేసీఆర్. గజ్వేల్‌కు ఆర్డీవో ఆఫీస్, రైలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఊర చెరువు, పాండవుల చెరువు సుందరీకరణ చేసింది కేసీఆర్ కాదా.. కళ్యాణ లకి, షాదీ ముబారక పథకాలతో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 1,00,116 అందించి మేనమామలా ఆదుకున్నది కేసీఆర్. ప్రభుత్వ



ఆసుపత్రిలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తోపాటు 13,000 అందించిన ఘనత కేసీఆర్‌ది' అన్నారు. 'మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, బీసీ, ఎస్సీ, మైనార్టీ బిడ్డల కోసం గురుకులాలు స్థాపించి చదువుల విప్లవం తెచ్చింది కేసీఆర్. ఒకపరిడు గజ్వేల్‌లో మూడు రోజులకోసారి నీళ్లు వచ్చే పరిస్థితి పోయి.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీళ్లు అందించారు. బిందెలు పట్టే కష్టం లేకుండా చేసి, మహిళల కష్టాలు తీర్చింది కేసీఆర్. రైతుబంధు ఎందుకు వేయలేదు అంటే ఎలక్షన్ అయ్యాక ఇస్తా అంటున్నాడు రేవంత్. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఆపలేదు. ఇంటింటికీ బియ్యం, మందులు పంపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఇప్పటికీ రెండు రైతుబంధులు ఎగ్గొట్టిండు. ఇది మూడోది. ఎగ్గొట్టిన రెండు, ఇపరిడు రావాల్సిన ఒకటి కలిపి మూడు రైతుబంధులు వెంటనే వేయాలని డిమాండ్ చేస్తున్నాం. కావాలంటే మాకు అభ్యంతరం లేదని ఎలక్షన్ కమిషన్‌కు మేమే లేఖ ఇస్తాం. 11వ తేదీలోగా రైతుబంధు వేయకపోతే రైతులు నిన్ను చీల్చి చెండాడుతారు' అని హరీష్‌రావు హెచ్చరించారు. 'త్యాగాలతో, ఆమరణ దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే చాలు బూతులు మాట్లాడే బూతుల పిత. ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తుండు. సర్వనాశనం చేసిండు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి.. పెన్షన్ అడిగితే లాగుల తొండలు వదులుతా, హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడు. హార్వర్డ్ యూనివర్శిటీకి వెళ్లి వచ్చానని చెపరికునే రేవంత్ రెడ్డి బుద్ధి.. కుక్క తోక వంకర అన్నట్టే ఉంది. గతంలో రూ. 400 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేసింది కేసీఆర్. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సగం కాలం గడిచినా ఒక్క రూపాయి పెంచలేదు. ఇప్పటివరకు ఒక్కో అవ్వతాతకు రూ.52,000 ప్రభుత్వం బాకీ పడింది' అని చెప్పారు.

### పొలిటికల్ గేమ్ చేంజర్‌గా...




# పిడిఎస్ స్మగ్లర్!
## కోట్లు కొల్లగొట్టి గంజాయి పంచిపెట్టి

**వంద మంది ప్రైవేట్ సైన్యం ఏర్పాటు.. ఛైర్మన్ కుర్చీపై కన్ను.. విపక్షపార్టీలో చేరిక**

**లోపాలే ఆయుధంగా సివిల్ సప్లై శాఖ లూటీ**

**అన్నీ తెలిసినా మౌనంగా అధికారులు..? .. సర్కారు దృష్టిపెడితే విధ్వంసానికి చెక్**

**హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 05 ():**

జగిత్యాల జిల్లాలో పిడిఎస్ రైస్ స్మగ్లింగ్‌ను ఆధారంగా చేసుకుని ఓ వ్యక్తి భారీగా అక్రమ సంపద కూడబెట్టినట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి . సివిల్ సప్లై శాఖలోని లొసుగులను ఆసరాగా చేసుకుని కోట్లు సంపాదించిన అతడు, భారీ పార్టీ ఫండ్ అందించి ఓ జాతీయ పార్టీలో చేరినట్లు సమాచారం . అక్రమంగా సంపాదించిన సొమ్ముతో గంజాయికి అలవాటు చేసిన వంద మందిని ప్రైవేట్ సైన్యంగా మలచుకున్నాడన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి . ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో విపక్ష పార్టీ తరఫున ఛైర్మన్ కుర్చీని కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాడని చర్చ జరుగుతోంది. ఇదేజరిగితే జగిత్యాల కేంద్రంలో అధికారపార్టీ పరువు గోదావరి పాలయ్యే పరిస్థితి నెలకొంది. ఈ వ్యవహారం అంతా తెలిసినా,గతంలో వందలాది క్వింటాళ్ల బియ్యంతో పలుమార్లు పట్టుబడ్డా పోలీసులు గానీ, సంబంధిత అధికారులు గానీ ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ఉక్కుపాదం మోపి దాడులు చేపడితే భారీగా అక్రమ నగదు వెలుగులోకి రావడంతో పాటు, అధికారపార్టీ మున్సిపల్ ఛైర్మన్ పదవిని కాపాడుకునే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# నిస్వార్థ సేవకుడు.. జల్లి సతీష్

## 4వ డివిజన్ సింహం గుర్తుతో కార్పొరేటర్‌గా బరిలో



అడుగడుగున ప్రజలు నీరాజనం

ఇళ్లు కోల్పోతే న్యాయం చేస్తాం

ఆడపిల్ల పెళ్లి ఖర్చుకు రూ.5 వేలు అందిస్తాం

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘంతో ప్రస్థానం..



ప్రతి ఒక్కరిలో స్పందించే హృదయం ఉంటుంది. ఉన్నంతలో అత్యవసరాలున్న వారిని అదుకోవడం, సాటి మనిషిగా సహకరించడం మానవత లక్షణం. అలాంటి లక్షణాలు ఉన్న వారు అరుదుగా ఉంటారు. మంచిర్యాల కార్పొరేషన్ శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన జల్లి సతీష్‌పై ప్రత్యేక స్థానం ఉంది. ఆపదలో ఉన్నవారికి నిస్వార్థంగా అన్ని రకాల సేవలు అందిస్తున్నారు కానీ ఆయన చేసిన సేవలు ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టాడు. మంచిర్యాల కార్పొరేషన్ శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆయన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తుతో 4వ డివిజన్ కార్పొరేటర్ ప్రజల ముందుకు వస్తున్నాడు. ప్రచారంలో ఆయనకు అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. జల్లి సతీష్ పై ప్రత్యేక కథనం..

– మంచిర్యాల, ఫిబ్రవరి 5(నినాదం)

శ్రీరాంపూర్ కు చెందిన యువ నాయకుడు జల్లి సతీష్ సామాన్య వ్యక్తి ఆయన్ని స్థానికులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నాడు. అప్పటి నుంచి ఆయన ప్రజల్లో నిత్యం ఉంటూ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. యువత తప్పుదోవ పట్టకుండా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు అందజేశారు. సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బహుమతులు అందజేశారు. సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మరణించిన కుటుంబాలకు సంఘం తరుపున నిత్యావసర సరుకులు, నగదు, ఆపదలో ఉన్నవారికి సైతం నగదు అందజేశారు.



**ఇళ్లు కోల్పోతే న్యాయం చేస్తాం.. జల్లి సతీష్, 4వ డివిజన్ అభ్యర్థి**

4వ డివిజన్ లో రానున్న రోజుల్లో సింగరేణి యాజమాన్యం ఉపరితల గని ఏర్పాటు చేస్తే ఇళ్లు తొలిగించడం జరుగుతుంది. ఇళ్ళు కోల్పోతే బాధితులకు సరైన నష్ట పరిహారం అందజేసి న్యాయం జరిగేలా చూస్తామని జల్లి సతీష్ పేర్కొన్నారు. ఆడపిల్ల పెళ్లికి తల్లిదండ్రులకు భారం కాకూడదన్న ఉద్దేశ్యంతో కార్పొరేటర్ గా గెలిపిస్తే డివిజన్ లో సొంతంగా రూ. 5వేలు, ప్రసవ ఖర్చులకు రూ. 5 వేలు, మృతి చెందిన కుటుంబాలకు రూ. 5వేలు ఆర్థిక భరోసా కలిపిస్తానని పేర్కొన్నారు. గెలిచిన వెంటనే డివిజన్ లో కోతుల, కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకుంటా. డివిజన్ లో ఓపెన్ జిమ్, 6 నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపు, పించను రాని వారికి ఇప్పించడం, వ్యాపారాలు ఏర్పాటు కోసం బ్యాంకుల చుట్టూ తిరుగకుండా లోన్లు ఇచ్చించడం చేస్తామని పేర్కొన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

# టమాటాలు ఈ కూరల్లో వేయకపోవడమే మంచిది..

## పొరబాటున వేశారో చిక్కులు తప్పవ్!







మెంతి వంటి ఇతర ఆకు కూరల్లో టమోటాలు వాడటం మానుకోవాలి. టమోటాలలో ఉండే ఆమ్లత్వం ఆకు కూరల సహజ రుచి, విలక్షణమైన వాసనను తగ్గిస్తుంది.

పాల గుమ్మడికాయ తేలికపాటి తీపి రుచి కలిగి ఉంటుంది. దీనికి టమోటాలు చేర్చితే దాని రుచి పుల్లగా మారుతుంది. అలాగే కాకరకాయకు కూడా టమోటాలు జోడించడం వల్ల కాకరకాయ సహజ చేదును టమోటా పుల్లనితో కలిసి పోతుంది. దీంతో దీని రుచి మారుతుంది.

బెండకాయకు టమోటాలు జోడించడం వల్ల అది మరింత జిగటగా ఉంటుంది. మీరు క్రిస్పీగా ఉండాలనుకుంటే టమోటాలకు బదులుగా మామిడి లేదా నిమ్మకాయను ఉపయోగించడం మంచిది.

పెరుగును ప్రధాన పదార్థంగా (కూర లేదా కొన్ని ప్రత్యేక గ్రేవీలు) ఉపయోగించే వంటలలో టమోటాలను నివారించాలి. పెరుగు, టమోటాలు రెండూ పుల్లగా ఉంటాయి కాబట్టి కూరల రుచి అధికంగా పుల్లగా మార్చే అవకాశం ఉంది.

కొన్ని పప్పుల (ఉదాహరణకు తెల్ల బఠానీలు లేదా శనగలు)తో చేసిన వంటకాలకు కూడా టమాట వాడకూడదు. ఇది అసలు రుచిని నిలుపుకోవాలనుకుంటే సుగంధ ద్రవ్యాల రుచి మారకుండా టమోటా పరిమితంగా మాత్రమే వాడాలి.

# సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం)** : జిల్లా కలెక్టరేట్ లోని టీఎన్జీవో కార్యాలయం లో ఎన్నికల అధికారి వనమాల సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సర్వే శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి సుధాకర్ టీఎన్జీవో నియమావళికి అనుగుణంగా, నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి సుమన్ కుమార్ మాట్లాడుతూ సర్వే శాఖ ఉద్యోగులందరూ సంఘటితంగా నిలిచి సర్వే శాఖ స్పెషల్ యూనిట్ జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం అవుటకు కృషి చేసిన ప్రతి ప్రాథమిక సభ్యుడిని అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేస్తూ, సర్వే శాఖకు టీఎన్జీవో సంఘం నందు ప్రత్యేక ప్రాతినిధ్యం ఇవ్వడానికి గల కారణాలను, సంఘం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్)ల సారథ్యంలో త్వరలో నిర్వహించే ఉద్యోగుల శంఖారావం కార్యక్రమానికి ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి, ఉద్యోగుల హక్కుల సాధన కొరకై నిర్వహించే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం సర్వే శాఖ స్పెషల్ యూనిట్ నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను పూలమాలతో సత్కరించి, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను నూతన కార్యవర్గం బృందం పక్షాన ఘనంగా సన్మానించి, ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగల్లో ఇన్ని పోషకాలా? సూపర్ హెల్తీ స్నాక్!



వేరుశనగ లడ్డూ కేవలం రుచికరమైన స్నాక్ మాత్రమే కాదు, ఇది శరీర జీవక్రియను పెంచి, కండరాలను దృఢంగా మార్చుతుంది. ఇందులోని విటమిన్ బి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే, ఈ లడ్డూ చేసేటప్పుడు చాలా మందికి వేరుశనగలు మిక్సీలో వేయగానే ముద్దగా మారి నూనె బయటకు వస్తుంది. అలా కాకుండా పొడిపొడిగా, పర్ఫెక్ట్ లడ్డూలు రావాలంటే కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకోవాలి. తక్కువ సమయంలో, కేవలం మూడు వస్తువులతో ఈ పోషకమైన లడ్డూను ఎలా తయారు చేయాలో ఇప్పుడు చూద్దాం.

కావలసిన పదార్థాలు :

వేరుశనగలు : 1 కప్పు
బెల్లం లేదా బ్రౌన్ షుగర్: 3/4 కప్పు
ఏలకుల పొడి: 1 టేబుల్ స్పూన్

**తయారీ విధానం :**

వేయించడం కోసం ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి, అందులో వేరుశనగ పప్పు వేసి దోరగా, సువాసన వచ్చే వరకు వేయించాలి.

వేయించిన వేరుశనగలు చల్లబడిన తర్వాత, వాటి పైన ఉన్న పొట్టును తీసివేసి శుభ్రం చేసుకోవాలి. గ్రేండింగ్ కి వేరుశనగలను మిక్సీ జార్‌లో వేసి 'పల్స్' మోడ్‌లో (ఆపి ఆపి) పొడిగా రుబ్బుకోవాలి. ఎక్కువసేపు రుబ్బితే నూనె బయటకు వచ్చి ముద్దగా మారుతుంది, కాబట్టి జాగ్రత్త.

మిక్సింగ్ కోసం ఇప్పుడు అదే జార్‌లో తురిమిన బెల్లం లేదా బ్రౌన్ షుగర్ వేసి ఒకసారి తిప్పండి. తద్వారా వేరుశనగ పొడి, బెల్లం బాగా కలుస్తాయి.

ఫ్లేవరింగ్ కి ఈ మిశ్రమాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకుని, అందులో ఏలకుల పొడి వేసి బాగా కలపాలి. లడ్డూలు చుట్టడం కోసం ఇప్పుడు మీకు కావలసిన సైజులో చిన్న చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. అంతే, ఎంతో రుచికరమైన, ప్రోటీన్ అధికంగా ఉండే వేరుశనగ లడ్డూ సిద్ధం.

# ఉద్యోగులకు కాగ్నిజెంట్ గుడ్‌న్యూస్.. 100శాతం బోనస్




ప్రముఖ ఐటీ సేవల సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తమ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 2025 సంవత్సరానికి గానూ 100శాతం బోనస్ ప్రకటించింది. రెండేళ్లకు ముందే కంపెనీ తన లక్ష్యాలను చేరినందుకు గానూ ఈ బోనస్ చెల్లింపులు చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ మేరకు కాగ్నిజెంట్ (జశీస్త్రఅఱఓఙుత్) సీఈఓ ఎస్.రవికుమార్ ఉద్యోగులకు పంపిన ఈ-మెయిల్ సందేశంలో పేర్కొన్నారు.

"ఉద్యోగుల క్రమశిక్షణ, పనితీరు, కాగ్నిజెంట్‌పై మన క్లయింట్ల నిబద్ధతకు 2025లో కంపెనీ సాధించిన ఫలితాలే ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యోగుల కృషికి గుర్తింపుగా.. 100శాతం బోనస్ ప్రోగ్రామ్‌ను అమలుచేస్తాం" అని రవికుమార్ తన సందేశంలో తెలిపారు. ఆదాయ వృద్ధి, లాభాలు వంటి అంశాల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన అగ్ర శ్రేణి సంస్థల జాబితాలో కాగ్నిజెంట్ చేరింది. 'విన్నర్స్ సర్కిల్'గా అభివర్ణించే ఈ జాబితాలో 2027 నాటికి చేరాలని కాగ్నిజెంట్ లక్ష్యంగా పెట్టుకోగా.. 2025లోనే కంపెనీ దాన్ని సాధించగలిగింది.

ఈ ఏడాది రూ. 2 లక్షల కోట్ల ఆదాయం: కాగ్నిజెంట్ అంచనా 2025 మొత్తానికి కాగ్నిజెంట్




ఆదాయం 7% పెరిగి 21.10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1.90 లక్షల కోట్ల)కు చేరింది. జనవరి-డిసెంబరును ఆర్థిక సంవత్సరంగా ఈ కంపెనీ పరిగణిస్తుంటుంది. అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగించే ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 3.50 లక్షల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో మెజార్టీ ఉద్యోగులు భారత్‌లోనే పని చేస్తున్నారు.

# ఆయుర్వేద వైద్యానికి పునర్జీవం

# ప్రసాదించిన దీవి రంగాచార్యులు

## దీవి రంగాచార్యులు వర్ధంతి

**దీవి రంగాచార్యులు భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యుల్లో ఒకరు. ఆయన ప్రాచీన వైద్యశాస్త్రంలో తన విశేష కృషి, ప్రతిభతో భారతీయ వైద్య చరిత్రలో చిరస్మర ణీయ స్థానాన్ని సంపాదించారు. ఆయుర్వేద వైద్యానికి పునర్జీవం ప్రసాదించిన మహోన్నత వ్యక్తిగా ఆయన పేరు నిలిచిపోయింది.**



దీవి రంగాచార్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్లలో 1898 జూలై 3న జన్మించారు. చిన్ననాటి నుంచే ఆయుర్వేదం పట్ల ఆసక్తిని పెంచుకున్న ఆయన, ఈ ప్రాచీన వైద్యశాస్త్రం పై లోతైన అధ్యయనానికి, ప్రజల సేవకు తన జీవితాన్ని అంకితం చేశారు.

దీవి రంగాచార్యులు ప్రాచీన భారతీయ వైద్యశాస్త్ర గ్రంథాలు చరక సంహిత, సుశ్రుత సంహిత, ఇతర సంప్రదాయ గ్రంథాలను లోతుగా అధ్యయనం చేశారు. ఆయుర్వేదం మాత్రమే కాకుండా, అల్లోపతి, నేచురోపతి, హోమియోపతి, క్రోమోథెరపీ, హైడ్రోథెరపీ, యోగా వంటి వివిధ వైద్య విధానాల్లో శిక్షణ పొందారు. వీటిని కలిపి సమగ్ర వైద్య. శాస్త్రానికి ఆయన ఆధునిక రూపురేఖలు ఇచ్చారు.

తన జీవితమంతా కర్మయోగిగా జీవించిన దీవి రంగాచార్యులు, ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించడమే తన ధ్యేయంగా పెట్టుకున్నారు. గుంటూరులో విద్యుత్ చికిత్సలను ప్రవేశపెట్టి, ఆయుర్వేద వైద్యానికి ఆధునిక సాంకేతికతను జోడించారు. ఆయన కేరళ పంచకర్మ చికిత్స విధానాలను అధ్యయనం చేసి, వాటిని మరింత సమర్థవంతంగా మార్చి ప్రజలకు అందించారు.

వ్యాధి నిర్ధారణ, చికిత్సా విధానాలు:దీవి రంగాచార్యులు రోగుల పట్ల గాఢ శ్రద్ధ చూపేవారు. వ్యాధి మూలాలను గుర్తించి, చికిత్సలను రోగి శరీర స్థితికి అనుగుణంగా నిర్దేశించేవారు. ఆయుర్వేద వైద్యాన్ని ఒక ఉద్యమంగా మార్చి రాష్ట్రమంతటా ప్రచారం చేశారు.

దీవి రంగాచార్యులు శాస్త్ర పరిశోధనలకు పెద్దపీట వేస్తూ, ఆయుర్వేదంలో అనేక నూతన ఆవిష్కరణలను చేశారు. 1936లో గుంటూరులో ఒక ప్రఖ్యాత ఆయుర్వేద కళాశాలను స్థాపించి, అనేక మంది వైద్య విద్యార్థులను తీర్చిదిద్దారు. ఆయన ప్రచురించిన "వైద్య ప్రదీపిక" మాస పత్రిక వైద్యశాస్త్ర సంబంధిత పరిశోధనలకు ఎంతో దోహదపడింది.

1926లో బాపట్లలో ప్రకృతి వైద్య మహాసభ నిర్వహించారు. 1927లో మచిలీపట్నంలో ఆయుర్వేద మహా మండలిని నిర్వహించి, ఆయుర్వేద వైద్య విస్తరణకు కృషి చేశారు. అనువంశిక ఆయుర్వేద, యునాని వైద్య సంఘమును స్థాపించి, 1933లో బ్రిటిష్ ప్రభుత్వం జారీ చేసిన ఇండియన్ మెడికల్ యాక్టును అనుగుణంగా మార్చి, వైద్య రంగానికి సాంకేతిక ప్రామాణికత కల్పించారు.

దీవి రంగాచార్యుల విశేష కృషిని గుర్తించి, అమెరికా ప్రకృతి వైద్య పరిషత్ వారు ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఆయుర్వేద వైద్య రంగంలో చేసిన మార్గదర్శక కృషికి రాష్ట్ర ప్రభుత్వం ఆయనను "కవి వాచస్పతి" బిరుదుతో సత్కరించింది.

దీవి రంగాచార్యులు నిత్య విద్యార్థిగా జీవిస్తూ వైద్య రంగంలో కొత్త మార్గాలను ఎప్పటికప్పుడు అన్వేషించేవారు. విద్యార్థులకు స్ఫూర్తి ఇచ్చే విధంగా తన విద్యా పద్ధతులు, సిద్ధాంతాలను రూపొందించారు. ఆయన 1976 ఫిబ్రవరి 6న గుంటూరులో మరణించారు.

..

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,కాలమిస్ట్...**
**9440595494**

# కాంగ్రెస్ రెండేళ్లలో మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే



**బీజేపీని గెలిపించిన వెంటనే రూ.500 కోట్లు తెస్తా**

**హుజురాబాద్ జమ్మికుంట రూపు రేఖలు మారుస్తా**

**బిజెపి అభ్యర్థులచే ప్రతిజ్ఞ చేయించిన కేంద్ర మంత్రి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**జమ్మికుంట, ఫిబ్రవరి5 (నినాదం):** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గాడిద గుడ్డేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవాచేశారు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణా లలో ఏర్పాటుచేసిన సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లా డుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే రాష్ట్రానికి రూ. 500 కోట్ల నిధులు తీసుకొని వస్తానని, ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు అయినందున కేంద్రము తాజాగా 259 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నాహయాం లో బీఆంఎస్ ప్రభుత్వ హయాంలో లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని ప్రస్తుతం అధికారంలో ఉన్నకాంగ్రెస్ ప్రభుత్వం దోచుకునేందుకు సిద్ధంగా ఉందని ఆ పార్టీల మాదిరిగా దొంగ హామీలు ఇవ్వమన్నారు. హుజురాబాద్ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బిజెపికి అప్పగిస్తే ఢిల్లీకి పోయి పెద్ద ఎత్తున నిధులు తీసుకుని వచ్చి రెండు పట్టణాల రూపురేఖలను మారుస్తామన్నారు. హుజరాబాద్‌లో మినీ స్టేడియం నిర్మాణం, జమ్మి కుంట పట్టణంలో నాయిని చెరువులో మినీ ట్యాం కుగా సుందరీకరణ, జమ్మి కుంటను కూరగా యల హబ్‌గా మార్చడంతోపాటు గెలిచిన వెంటనే బొంద్రాయిని ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. కరీంనగర్ తరహాలో జమ్మి కుంటలో రైల్వేస్టేషన్‌ను ఆధునికరించి ఫుట్ ఓవర్ బ్రిడ్జితో సహా ఎస్కులేటర్ల సదుపాయాన్ని కల్పిం చేలా తీర్చిదిద్దానన్నారు. లోతట్టు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డ్ అంబేద్కర్ కాలనీ కృష్ణ కాలనీ ఏరియాలలో మురికినీరు కాలువ సమస్య లేకుం డా ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి చేస్తానని, కేంద్ర నిధులు తీసుకొని వచ్చి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడంతోపాటు పీఎం ఆవాస్ యోజన నిధులను తీసుకొని వచ్చి పేదలందరికీ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తామ న్నారు. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా హుజు రాబాద్‌కు 19 కోట్ల 57 లక్షలు, జమ్మికుంటకు 8 కోట్ల 23 లక్షలు, హుజురాబాద్ జమ్మికుంటకు అమృత్ పథకం కింద 49 కోట్ల 25 లక్షలతో పాటు సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కోసం 6కోట్ల50లక్షలు మంజూరు చేయించినట్లు పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు 20వేలకు పైగా ఉచితంగా సైకిల్ అందజేయడంతో పాటు వారి యొక్క వార్షిక పరీక్ష ఫీజులను సైతం తానే ఎంపీని జీతం నుండి చెల్లించినట్లు పేర్కొన్నారు. హుజురాబాద్ జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే వరదలా నిధులను తీసుకొని వచ్చి మరింత అభివృద్ధి చేస్తానని కబ్జాలు చేసే వాళ్లకు కాకుండా నిజా యితీపరులకు గుణవంతులకు ఓటు వేసి గెలిపిం చాలని బండి సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బిజెపి అభ్యర్థులతో గెలిచిన తర్వాత ఏ పార్టీలకు వెళ్ళమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఎన్నికల ఇన్చార్జి ఎర్ర మహేష్, మసూదన్ రెడ్డి తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు




నినాదం

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే..!



మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ తప్పనిసరి. అయితే ఆ బ్రేక్‌ఫాస్ట్ ఆరోగ్యకరమైనది అయితే మరింత మంచిది. పౌష్టికాహారం దీర్ఘకాలం శక్తిని అందిస్తుంది. గంటల తరబడి మిమ్మల్ని పూర్తి శక్తితో ఉంచుతుంది. మంచి ఆహారం సాధారణంగా ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, సూక్ష్మపోషకాలను కలిగి ఉంటుంది. అందుకే ఉదయం ఖాళీ కడుపుతో తీసుకునే ఆహారం, పానీయాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు మీ కడుపు, ప్రేగు, మొత్తం జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే.. ఉదయం ఖాళీ కడుపుతో ఎలాంటి ఆహారం తినాలో కొన్ని విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, మరియు యాంటీఆక్సిడెంట్లు అవసరమైనంత మేర ఉన్న అరటిపండ్లు మంచి బ్రేక్‌ఫాస్ట్‌గా చెప్పవచ్చు. ఉదయాన్నే రెండు అరటిపండ్లు తినడం వల్ల మీ రోజును అదనపు శక్తితో ప్రారంభించవచ్చు. బ్లడ్ షుగర్ తక్కువగా ఉన్నప్పుడు అరటిపండ్లలోని కార్బోహైడ్రేట్లు ఎనర్జీ బూస్టర్‌గా పనిచేస్తాయి. అదనంగా, అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. సెరోటోనిన్ మనల్ని రిలాక్స్‌గా, సంతోషంగా ఉండేలా చేస్తుంది. కాబట్టి అల్పాహారానికి ముందు అరటిపండు తింటే మంచిదంటున్నారు నిపుణులు. ఖర్జూరం మీ రోజువారీ ఆహారంలో ఆరోగ్యకరమైన స్వీటుగా చెప్పవచ్చు. సరైన ఆరోగ్యాన్ని పొందడంలో సహాయపడే అన్ని రకాల పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ఖర్జూరాలలో కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్, ప్రోటీన్, ఐరన్, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, సోడియం మొదలైన ఖనిజాలు, విటమిన్లు, దీ1, దీ2, సమృద్ధిగా ఉంటాయి. మీ రోజువారీ ఆహారంలో ఖర్జూరాలను చేర్చుకోవడం వల్ల ఫ్రీ రాడికల్ డ్యామేజ్‌ను నివారించవచ్చు. కొరోనరీ హార్ట్ డిసీజ్, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. విటమిన్ ఎ, బి,సి, ఇ, కె, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, జింక్, ఫైబర్, ప్రోటీన్ వంటి పోషకాలు ఆపిల్స్‌లో పుష్కలంగా లభిస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో యాపిల్‌ను తింటే ఎక్కువ లాభాలు పొందొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందులో ఉండే విటమిన్ ని శరీరం త్వరగా గ్రహిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. అధిక రక్తపోటుతో బాధ పడే వారు ఖాళీ కడుపుతో ఆపిల్ తింటే చాలా మేలని అంటున్నారు. గుండె జబ్బులు వచ్చే రిస్క్ సైతం తగ్గుతుంది. అంతేకాదు, ఖాళీ కడుపుతో యాపిల్‌ను తింటే మలబద్ధకం సమస్య దూరం అవుతుంది. శరీరంలో వాపులు తగ్గుతాయి. మెదడు చురుగ్గా పని చేస్తుంది. శరీరం రోజంతా యాక్టివ్‌గానూ ఉంటుంది. బాదంపప్పులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. బాదంపప్పును సలాడ్ రూపంలోనూ, పచ్చిగా కూడా తినవచ్చు. లేదంటే ప్రోటీన్ షేక్స్‌లో యాడ్ చేసుకున్న సరే. మీరు కాఫీకి ప్రత్యామ్నాయంగా బాదం పాలను కూడా తాగవచ్చు. విటమిన్, ప్రోటీన్, ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్, మాంగనీస్, ఫైబర్‌తో నిండిన బాదం మీకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అవుతుంది. కానీ వాటిని రాత్రంతా నానబెట్టిన తర్వాత తినటం మంచిది. గుడ్లు సహజంగా లభించే ఇతర ఆహారాల కంటే ఎక్కువ ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి. ఉదయాన్నే గుడ్లు తినటం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. దీంతో అతిగా తినకుండా ఉంటారు. కాబట్టి బరువు తగ్గేందుకు ఇదొక గుడ్ ఆప్షన్. గుడ్లలో ఐరన్, విటమిన్ డి, పొటాషియం, జింక్ ఉంటాయి. ఇవి మీ శక్తి స్థాయిలను పెంచుతాయి. ముఖ్య విషయం ఏంటంటే.. వీటిని మీరు ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే.



# ఆరోగ్యమే కాదు అందానికీ బొప్పాయి భేష్ అంటున్న నిపుణులు

సాధారణంగా ప్రకృతి ప్రసాదించే అన్ని పండ్లూ ఆరోగ్యానికి మంచివే. రోజుకి ఒక్క యాపిల్ పండు తింటే డాక్టర్ దగ్గరకు వెళ్లే పనుండదు అంటారు. ఒక్క యాపిల్ మాత్రమే కాదు. ప్రకృతిలో లభించే పళ్లలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. అవి మనుషులకే కాదు, పశుపక్ష్యాదులకు కూడా మంచి ఆరోగ్యాన్నిస్తాయి. బొప్పాయితో ఆరోగ్యం మాత్రమే కాదండోయ్.. అందానికి కూడా బొప్పాయి నెంబర్ 1 గా పనిచేస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ప్రస్తుతం మనం బొప్పాయి వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలగురించి తెలుసుకుందాం. బాగా పండిన బొప్పాయి చర్మం, జుట్టు, రోగనిరోధక వ్యవస్థ మొత్తానికి మేలు చేస్తుంది. మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సాయపడుతుంది. అలాగే కొన్ని సాధారణ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. బొప్పాయి పండులో మీ చర్మాన్ని కాంతివంతంగా మార్చే శక్తి ఉంది. అందుకే బొప్పాయి పండును ఫేస్ వాష్, ఫేస్ క్రీమ్, ఫేస్ ప్యాక్, బాడీ లోషన్ వంటి చర్మ సంబంధిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. విటమిన్లు, ఖనిజాలు, ఎంజైమ్‌లు బొప్పాయిలో పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి అధికంగా ఉంటుంది. బొప్పాయి మన



శరీరంలోని అన్ని అవయవాలకు జీవితంలోని అన్ని దశలలో ప్రయోజనకరంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు పేర్కొన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. 2013లో చేసిన ఓ అధ్యయనం ప్రకారం, విటమిన్ ఎ, బి, సి అధికంగా ఉండే బొప్పాయి మనిషి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బొప్పాయి ప్రోటీయోలైటిక్ ఎంజైమ్‌లను, పపైన్, చైమోపాపైన్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. ఇవి కడుపులో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. పపైన్ ఎంజైమ్‌లో ప్రోటీన్ కరిగిపోయే గుణాలు ఉన్నాయి, ఇవి మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. డెడ్ స్కిన్ సెల్స్ ను బొప్పాయి క్లియర్ చేస్తుంది. బొప్పాయిలో లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ముఖం ముడుతలను తగ్గించడంలో సహాయపడతాయి. 2017 అధ్యయనం ప్రకారం, బొప్పాయిలోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ డ్యామేజ్‌ని తగ్గించడంలో సహాయపడతాయి. చర్మం మృదువుగా, కాంతివంతంగా, యవ్వనంగా ఉంచడంలో ఉపయోగపడతాయి. బొప్పాయి.. చర్మంపై కాలిన గాయాలు ఇతర చర్మ వ్యాధులకు సహజ నివారణిగా పనిచేస్తుంది. బొప్పాయి చర్మానికి మంచి మాయిశ్చరైజర్ కూడా. పొడిబారిన చర్మానికి తిరిగి సహజ తేమను తిరిగి తేవడంలో సహాయపడుతుంది. బొప్పాయి గుజ్జును మీ చర్మంపై క్రమం తప్పకుండా పూయడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది. దాని సహజ కాంతిని తిరిగి తీసుకురావడానికి సహాయపడుతుంది. బొప్పాయి గుజ్జు మీ ముఖానికి సహజ బ్లీచ్‌లాగా పనిచేస్తుంది. బొప్పాయి మీ చర్మపు టాన్ వదిలించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఇందులోని పాపైన్ ఎంజైమ్ మొటిమల మచ్చలు లేదా నల్లబడిన మోచేతులు, మోకాళ్ల వంటి ముదురు చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

## స్పూన్ నెయ్యిలో చిటికెడు మిరియాల పొడి కలిపి తీసుకుంటే.. ఆ సమస్యలు చిటికెలో మాయం!





నేటి కాలంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్యంతో బాధపడు తున్నారు. అస్థవ్యస్థమైన జీవనశైలి కారణంగా చిన్న వయసులోనే దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడుతున్నారు. దీంతో రోజూ రకరకాల మందులు తీసకుంటూ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూసుకుంటున్నారు. అయితే ఈ వంట గదిలో ఉండే ఈ రెండు పదార్థాలను కలిపి తింటే ఇకపై మందులు వేసుకోవల్సిన అవసరం ఉండదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటంటే.. నెయ్యి, నల్ల మిరియాలు. ఒక చెంచా నెయ్యి తీసుకుని, అందులో కొన్ని నల్ల మిరియాల పొడిని వేసుకుని బాగా కలుపుకోవాలి. ఆ తర్వాత దీనిని తినాలి. ప్రతిరోజూ ఇలా ఒక చెంచా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. నెయ్యి, నల్ల మిరియాలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది చాలా వ్యాధులను నయం చేయగల చక్కని ఇంటి నివారిణి. నెయ్యి, నల్ల మిరియాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. నెయ్యిలో ఉండే ఎ, ఇ, కె విటమిన్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు రోజూ దీనిని రోజూ ఒక చెంచా చొప్పున తినాలి. కీళ్ల వాపు, నొప్పిని తగ్గించడంలో నెయ్యి సహాయపడుతుంది. నెయ్యి, మిరియాలు తింటే గుండెకు,కాలేయానికిమేలుచేస్తుంది.కాబట్టి మీరూ కాలేయసమస్యతో బాధపడుతున్నట్లయితే, ఈ హోం రెమెడీని ప్రతిరోజూ తినవచ్చు. ఏడాది పొడవునా జలుబు, దగ్గు వంటి సమస్యలు ఉంటే నెయ్యి, నల్ల మిరియాల పొడి మిశ్రమం తింటే త్వరిత గతిన ఉపశమనం పొందుతారు. ఇది వాయుమార్గాన్ని శుభ్రంగా ఉంచుతుంది. ఫలితంగా ముక్కు బ్లాక్ అవకుండా సాఫీగా ఉంటుంది.

## కొత్త బెల్లం కంటే పాత బెల్లం వెయ్యిరెట్లు మంచిదట.. మీరూ తినండి ఎన్ని లాభాలో!

తాజా బెల్లం తినడం చాలా మందికి ఇష్టం. అయితే కొత్త బెల్లం కంటే పాత బెల్లం ఎక్కువ మేలు చేస్తుందని మీకు తెలుసా..? అవును.. ఆశ్చర్యంగా అనిపించినా ఇది పోషకాహార నిపుణులు చెబుతున్న మాట. నేటి నుంచి వంటగదిలో కొత్త బెల్లానికి బదులు పాత బెల్లాన్ని వాడటం ప్రారంభించండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 1 నుండి 2 సంవత్సరాల కాలంపాటు నిల్వ చేసిన బెల్లం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. సుదీర్ఘ కాలంలో బెల్లంలోని యాంటీ ఆక్సిడెంట్, పోషక విలువలు పెరుగుతాయి. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కాబట్టి 1 నుంచి 2 సంవత్సరాలలోపు పాత బెల్లం తీసుకోవడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులోని మొలాసిస్‌ను వివిధ పోషకాలను అందిస్తుంది. పాత బెల్లం దుకాణాల్లో దొరుకుతుంది. కానీ దీని ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. బెల్లం అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఇది శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడుతుంది. కార్బోహైడ్రేట్లు, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు బెల్లంలో పుష్కలంగా ఉంటాయి. బెల్లం మన జీర్ణక్రియను అనేక విధాలుగా మెరుగుపరుస్తుంది. బెల్లంలో అనేక రకాల ఎంజైమ్‌లు, ఫైబర్‌లు ఉంటాయి. ఇవి ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడతాయి. బెల్లం ఎముకల ఆరోగ్యానికి కావల్సిన ముఖ్యమైన కాల్షియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది.



# కరివేపాకు మజ్జిగ

## ఒక గ్లాసు తాగితే ప్రయోజనాలే వేరు..!



ఉత్తమ ఆహారాలలో మజ్జిగ అతి ముఖ్యమైనది. మజ్జిగను భోజనానికి ముందు, భోజనం తర్వాత, పడుకునే సమయంలో ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల సహజంగా వేసవి ఎండ నుంచి శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. మజ్జిగ జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రోబయోటిక్. ఇది గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కూడా సమతుల్యం చేస్తుంది. మజ్జిగను ఇతర మూలికలు, సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాగే, కరివేపాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కరివేపాకులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, విటమిన్లు సి,ఎ,బి,ఇ మొదలైనవి ఉంటాయి. ఇవి మంచి యాంటీ ఆక్సిడెంట్లు, రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో కూడా పోరాడుతుంది. కరివేపాకు జుట్టు పెరుగుదల, చర్మ సంరక్షణలో సహాయపడుతుంది. కరివేపాకు తినడం వల్ల గుండె పనితీరు కూడా మెరుగుపడుతుంది. అయితే మీరు ఎప్పుడైనా కరివేపాకు మజ్జిగ తాగారా? ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కరివేపాకు మజ్జిగకు కావలసినవి: పెరుగు 1కప్పు, నీరు 2 కప్పులు, కరివేపాకు- 1కట్ట, మిరియాల పొడి - 1/2, ఉప్పు రుచికి తగినంతగా కరివేపాకు మజ్జిగ ఎలా తయారు చేయాలి: ముందుగా పెరుగును నీళ్లలో కలిపి మజ్జిగ చేసుకోవాలి. తర్వాత మిక్సీ జార్‌లో కరివేపాకు, పచ్చిమిర్చి,మిరియాలు, ఉప్పు వేసి పేస్ట్‌లా చేసుకోవాలి.తర్వాత ఈ కరివేపాకు మిశ్రమాన్ని మజ్జిగలో వేసి బాగా కలపాలి.ఇప్పుడు హెల్తీఅండ్ టేస్టీ కరివేపాకు మజ్జిగ రెడీ.

# టెన్షన్‌లో ఉన్నారా.. ఇలా చేస్తే చాలా త్వరగా రిలాక్స్ అవ్వొచ్చు..



కాలంతో పరిగెడుతున్న జీవితాలు మనవి. ఎప్పుడూ ఉరుకులు పరుగుల జీవితాలే. కాస్త టైమ్ దొరికితే రిలాక్స్ అవ్వడానికి చూస్తాం. కానీ టైమే ఉండదు. దీనికి తోడు పని ఒత్తిడి.అందుకే చాలా మంది స్ట్రెస్ ఫీల్ అవ్వడం ఒక్కోసారి ఫ్రెస్టేట్ కూడా అవుతాం. దీంతో మానసిక ప్రశాంతత అనేది లేకుండా పోతుంది. స్ట్రెస్ కారణంగా ఏదో ఒక ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయి. అయితే వీటన్నిటికీ చెక్ పెట్టాలంటే ఇలా చేయండి అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు రెగ్యులర్ పనులన్ని పూర్తయిపోయాక.. బాడీ అంతా అలసిపోయిన కానీ నిద్ర రాదు. వర్క్ టెన్షన్, ఒత్తిడి కారణం ఏదైనా రిలాక్స్ అవుదామని అనుకున్నా నిద్ర రాదు. ఇలాంటివి మనం రెగ్యులర్?గా గమనిస్తూ ఉంటాం. ఇలా అనిపించినప్పుడు ఏమీ ఆలోచించకుండా కేవలం నేలపై పడుకోవలని నిపుణులు సూచిస్తున్నారు. యోగ చేసే వారికే కాదు.. చేయని వారికి తెలిసిన ఆసనం శవాసనం. నేల మీద వెల్లకిలా పడుకొని కాళ్లు చేతులను దూరంగా ఉంచడమే శవాసనం. ఈ శవాసనం చేయడం ద్వారా కండరాల మధ్య ఉన్న ఒత్తిడి తొలగిపోతుంది. ఆందోళనలో ఉన్నప్పుడు ఇలా నేలపై పడుకోవడం ద్వారా అసంకల్పిత ప్రతీకార చర్యను శాసించే నాడులు ఉత్తేజం చెంది.. ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దీంతో మనసు కుదటపడుతుంది అని అంటున్నారు నిపుణులు. నిత్యం యోగా, ఆసనాలు, ధ్యాసం లాంటివి చేసే వారికి ఇవన్నీ కొత్తేమీ కాదు. కానీ వీటిని రెగ్యులర్ గా చేయని వారికి కూడా ఈ శవాసనంచాలా చక్కగాఉపయోగపడుతుందిఅనిఅంటున్నారు నిపుణులు.

# గోర్లు కొరికే అలవాటు మీకు ఉందా..? అయితే తెలియకుండానే సమస్యల్లో..



దైనందిన జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు మనల్ని వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనం ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం.. అయితే, మన గోర్లలో ఎన్నో రకాల బ్యాక్టిరియా దాగుంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా మనం రోజు మొత్తంలో చేతులను చాలా సార్లు తాకుతాము. ముఖం నుంచి శరీరంలోని ఇతర భాగాల వరకు.. చేతులతో తాకుతాం.. అయితే, మీ అందమైన గోర్ల క్రింద లక్షలాది సూక్ష్మ జీవులు నివసిస్తాయన్న విషయం మీకు తెలుసా? తెలియకపోతే.. ఈ స్టోరీ చదవాల్సిందే.. మన గోర్ల కింద 32 రకాల బాక్టీరియాలు, 28 రకాల ఫంగస్‌లు ఉన్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఈ పరిశోధన 2021లో జరిగింది. అమెరికన్ పాడియాట్రిక్ మెడికల్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధకులు గోర్ల కింద నుంచి శాంపిల్స్ తీసుకుని వాటిని టెక్నికల్ పద్ధతుల్లో విశ్లేషించగా అందులో 32 రకాల బ్యాక్టీరియా, 28 రకాల ఫంగస్ ఉన్నట్లు గుర్తించారు. వీటిలో, 50% నమూనాలలో బ్యాక్టీరియా మాత్రమే ఉంది. 6.3% మాత్రమే ఫంగస్‌ను కలిగి ఉంది. 43.7% బ్యాక్టీరియా, ఫంగస్‌ల మిశ్రమ సమూహాన్ని కలిగి ఉన్నట్లు అధ్యయనం తెలిపింది. కాలి గోర్లలో కూడా బ్యాక్టీరియా ఉంటుందని అధ్యయనం పేర్కొంది. అందుకే గోర్లు, చేతుల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకతపై నివేదికలు నొక్కిచెబుతున్నాయి. అన్నింటికంటే, మనం తినడానికి, ముక్కు తుడుచుకోవడానికి లేదా ఎవరినైనా కౌగిలించుకోవడానికి, ప్రతిదానికీ మన చేతులను ఉపయోగిస్తాము. అటువంటి పరిస్థితిలో, గోర్ల శుభ్రత మన అందానికే కాదు, మన ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు.. పరిశోధకులు ఏమి చెప్పారు? గోర్ల కింద ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ సాధారణంగా హానిచేయనివని పరిశోధకులు చెబుతున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, ఈ సూక్ష్మజీవులు బలహీనమైన ఇమ్యూనిటీ పవర్ ఉన్నవారిలో లేదా గోళ్లలో ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారిలోకి ఈజీగా ప్రవేశిస్తాయి. ఇన్ఫెక్షన్ లక్షణాలు గోర్లు రంగు మారడం, వాపు, నొప్పి, చీము కారడం వంటివి ఉండవచ్చు. గోర్లను శుభ్రంగా ఉంచుకోవడం ఎలా? మీ చేతులు, గోర్లను సబ్బు, నీటితో కనీసం రోజుకు రెండుసార్లు కడగాలి. గోర్ల కింద మురికి పేరుకుపోకుండా ఉండేందుకు సాఫ్ట్ బ్రష్ ఉపయోగించండి. పొడవాటి గోర్లు ఉంచుకోవడం మానుకోండి. ఎందుకంటే వాటిలో ధూళి, క్రిములు సులభంగా పేరుకుపోతాయి. గోర్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోండి.. గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించడానికి పదునైన సాధనాలను ఉపయోగించండి. నెయిల్ పెయింట్ వేయడానికి ముందు, తర్వాత మీ గోర్లను శుభ్రం చేసుకోండి. గోళ్లలో ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా ఏదైనా అసాధారణత కనిపించినట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

## మీ భూమి మీ హక్కు ప్రజల ఆస్తులకు.. ప్రభుత్వ రాజముద్ర కరివేన గ్రామంలో పాస్ పుస్తకలు పంపిణీ చేసిన శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ కార్తీక్

ఆత్మకూరు ప్రతినిధి. నంద్యాల జిల్లానేడు ఆత్మకూరు మండలంకరివేన గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారుపాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ తోకలిసి పాల్గొని పంపిణీ చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి. ఈకార్యక్రమంలో ఎంపీపీ నల్లగల్వ తిరుపాలమ్మ, సర్పంచ్ మురహరిమాణిక్యమ్మ, ఆర్ డి ఓ నాగజ్యోతి, తాసిల్దార్ రత్న రాధిక,. టిడిపి నాయకులు రైతులు గ్రామ ప్రజలు. భారీ సంఖ్యలో పాల్గొన్నారుమొదలైన వారు పాల్గొన్నారు.





## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలి

**ఉత్పాదన, సేవా రంగాల్లో 07 యూనిట్లకు రూ.34.30 లక్షల రాయితీలకు ఆఎఇఖఅ కమిటీ ఆమోదం**

**జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంపుకు ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు కీలకం**

**కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో లక్ష్య సాధన దిశగా చర్యలు**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి**



నంద్యాల, ఫిబ్రవరి 04 :-సింగిల్ డెస్క్ విధానంలో పరిశ్రమల అనుమతులకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సమర్పించే దరఖాస్తులను నిర్ణీత గడువులోపే పరిష్కరించి, జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (ఆఎఇఖఅ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 491 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 474 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 17 దరఖాస్తులను సంబంధిత శాఖలు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రయోజనాల కింద ఉత్పాదన మరియు సేవా రంగాలకు చెందిన 07 పరిశ్రమల యూనిట్లకు రూ. 34. 30 లక్షల రాయితీలను కమిటీ ఆమోదించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (ఖఓఇఉఖ) కింద జిల్లాలో 368 దరఖాస్తులు అందగా, వాటిలో 99 దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తి (ఉఆఖ) పెంపులో భాగంగా ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (ఖఓఈఓఇ) కింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, మహిళా పొదుపు సంఘాలకు ప్రాజెక్టు వ్యయంలో 35 శాతం వరకు, గరిష్టంగా రూ. 10 లక్షల సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 52 దరఖాస్తులను బ్యాంకులకు పంపగా, 27 దరఖాస్తులకు రుణాలు మంజూరు కావడం జరుగుతోందన్నారు. జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే స్థానిక ఆహార ఉత్పత్తులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రోజా, జాస్మిన్ వంటి పూల సాగు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో సుగంధ ద్రవ్యాల తయారీ కేంద్రాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎర్ర అటుకులు, నల్ల అటుకులు, మరమరాలు, మసాలా మరమరాలు, పచ్చిమిర్చి తొడిమ తీసే యూనిట్ల స్థాపనకు అవసరమైన చర్యలు చేపట్టాలని మెప్మా పీడీని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ప్రభుత్వ సేవల ద్వారా ప్రజా అభిప్రాయం మెరుగుపడాలి

**చిత్తశుద్ధితో పనిచేసి జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



నంద్యాల,స్వాతి కిరణం ప్రతినిధి ఫిబ్రవరి 05 :-ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల ద్వారా ప్రజా అభిప్రాయం (పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్) మెరుగుపడేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ రజియా సుల్తానా, జిల్లా సరఫరాల అధికారి రవిబాబు, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, డీఎల్‌డీఓ శివారెడ్డి, జిల్లాలోని 13 మండలాల సబ్ రిజిస్ట్రార్లు తదితరులు పాల్గొన్నారు.×ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల వారి సంతృప్తి స్థాయిని తెలుసుకునేందుకు ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థల ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. అయితే రాష్ట్ర స్థాయిలో రిజిస్ట్రేషన్ శాఖ చివరి స్థానంలో ఉండటం అత్యంత బాధాకరమని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్యాపిలి, డోన్, కోవెలకుంట్ల, బనగానపల్లె ప్రాంతాలు వెనుకబడి ఉండటంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పారదర్శకతతో, జవాబుదారీతనంతో సేవలు అందిస్తున్నప్పటికీ, ప్రజలకు అందే సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట అందిస్తున్న సేవల వివరాలతో కూడిన పెద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అవినీతికి పాల్పడినట్లయితే ఫిర్యాదు చేయడానికి సంబంధించిన ఫోన్ నంబర్లతో కూడిన బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, గ్రామ పంచాయతీ సేవలు వంటి అంశాలలో జిల్లాను మరింత మెరుగైన స్థానంలో నిలపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ పరిధిలో ప్రతి బస్ స్టేషన్‌లో ప్రయాణికులకు అవసరమైన టాయిలెట్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్‌ను ఆదేశించారు. సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలు కూడా ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.×అంతకుముందు జిల్లా కలెక్టర్ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లాగిన్ ను స్వయంగా ఓపెన్ చేసి, వివిధ శాఖలకు సంబంధించిన ప్రజల అభిప్రాయం కోసం అడిగే ప్రశ్నలను చదివి వినిపిస్తూ, వాటి ఆధారంగా ప్రజా సంతృప్తి పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.




## బయో మైనింగ్ మార్చి నాటికి పూర్తి చేయాలి

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**

**ఏప్రిల్‌లో డబ్ల్యూఈపి నిర్మాణం మొదలవ్వాలి**



నగరపాలక సంస్థ;04-02-2026బుధవారంకర్నూలు శివారులోని గార్గేయపురం డంప్‌యార్డులో బయో మైనింగ్ ప్రక్రియను మార్చి చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. బుధవారం ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి గార్గేయపురం డంప్‌యార్డులో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్న ప్రదేశంలో జరుగుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మున్సిపల్, ప్రజారోగ్య, జెడ్పీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గార్గేయపురం డంప్‌యార్డులో ఎంఆర్ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) నిర్మాణానికి సంబంధించిన ఒప్పంద ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జోహరపురం డంప్‌యార్డులో బయో మైనింగ్ పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. నగరంలోని ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకుల వివరాలను తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయంలో నమోదు చేసుకొని, వాహనాలకు జీపీఎస్ పరికరాలు అమర్చాలని, సెప్టిక్ ట్యాంకుల నుంచి సేకరించే మలిన అవశేషాలను మురుగు శుద్ధి కేంద్రం ద్వారానే శుద్ధి చేయాలని స్పష్టం చేశారు. 'నమస్తే' కార్యక్రమం ద్వారా చెత్త సేకరణలో నిమగ్నమైన వ్యర్థ సేకరించేవారిని గుర్తించి, వారికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఐఈసి కార్యకలాపాలు, నిర్మాణ-కూల్చివేత వ్యర్థాల నిర్వహణ విధానాల అమలుపై పట్టాభి ఆరా తీశారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ.. ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు అనంతపురం జిల్లాల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను శాస్త్రీయంగా వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రజా-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో సుమారు రూ. 300 కోట్ల వ్యయంతో రెండేళ్లలో నిర్మించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా చెత్త నిల్వలు తగ్గడంతో పాటు పర్యావరణ కాలుష్యం నియంత్రణ, స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి, స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయడానికి గార్గేయపురం డంప్‌యార్డులో బయో మైనింగ్ ప్రక్రియను మార్చి చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ప్రతిరోజూ సుమారు 100 టన్నుల చెత్తలో ప్లాస్టిక్, కాగితం, లోహం, గాజు వంటి పునర్వినియోగ పదార్థాలను వేరు చేసి మళ్లీ వినియోగానికి పంపే పదార్థాల పునర్వినియోగ వేర్పాటు కేంద్రాన్ని (ఎంఆర్ఎఫ్) ఆరు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. దీని వల్ల చెత్త పరిమాణం గణనీయంగా తగ్గి, వనరుల సంరక్షణతో పాటు నగర పరిశుభ్రత మెరుగుపడుతుందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నార్సప్ప రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య శాఖ ఈఈ గుర్రప్ప యాదవ్, కార్యదర్శి నాగరాజు, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి మహా పుష్కరాల నాటికి విద్యుత్ శాఖ పనులు పూర్తి కావాలి

**మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

రాజమండ్రి: గోదావరి మహా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో అమలవుతున్న విద్యుత్ శాఖకు సంబంధించిన పనులు పూర్తి చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. గురువారం నాడు తూర్పు గోదావరి జిల్లా పర్యటన లో భాగంగా రాజమండ్రిలోని ఓ ప్రైవేటు అతిథి గృహంలో జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్... శాఖకు సంబంధించి సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేయాలని, అవసరమైన చోట అదనపు సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను ముందుగానే సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. అఖండ గోదావరి పుష్కరాల కోసం సబ్‌స్టేషన్ల స్థలాల గుర్తింపు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని భూములను ముందుగానే 'ఇయర్ మార్క్' చేయాలని తెలిపారు. ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద జిల్లాలో చేపడుతున్న విద్యుత్ పునర్ వ్యవస్థీకరణ పనులను వేగవంతం చేయాలని, 2026 మార్చి నాటికి ఏపీ ట్రాన్స్‌కో పరిధిలోని సబ్‌స్టేషన్ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు గిరిజన గర్భవతులకు బాలింతలకు వైద్య ఆరోగ్య శిబిరాన్ని డాక్టర్ ఏ రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది



ఆత్మకూరు ప్రతినిధి: నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణఈకార్యక్రమంలో గర్భవతులకు అవసరమైన రక్త పరీక్షలు స్కానింగ్లు మరియుక్లినికల్ పరీక్షలను డాక్టర్ రాయుడు గైనకాలజీ వైద్య నిపుణులు గారు మరియుడాక్టర్ లక్ష్మీ ప్రసన్న జనరల్ సర్జన్ గారు చూడడం వారి ఆరోగ్యానికిమరియు బిడ్డ ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడంపౌష్టికాహారం ఏ విధంగా తీసుకోవాలో తెలియజేయడం జరిగినది. ఈకార్యక్రమం నందు సి జె వి. రవికుమార్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్,షేక్షావలి ఆఫ్తాల్మిక్ ఆఫీసర్, రెహన నర్సింగ్ ఆఫీసర్లు, ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది వివిధ గ్రామాల నుండి మరియు గూడెం ల నుండి గర్భవతులుబాలింతలు పాల్గొనడం జరిగినది.


## సీమ వైసీపీ నేతల చలో పోతిరెడ్డిపాడు పై ఘాటుగా స్పందించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి..




ఆత్మకూరు ప్రతినిధి :నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలఐదేళ్లవైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టుల ఏమి వెలగబెట్టారో చర్చకు సిద్ధమా..నాడు పోతిరెడ్డి పాడు నుంచి తెలుగుగంగ ద్వార సీమకు సాగునీరు అందించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీఆర్ నేడు చంద్రబాబు నాయుడు గారు ప్రాజెక్టులన్నింటి గాడిలోపెట్టారు...ప్రతి ప్రాజెక్టులో పుష్కలంగాపూరి స్థాయిలో నీటి నిల్వ ఉంది, ఖరీఫ్ లో పుష్కలంగా సాగునీరు అందించాం.. ఇప్పుడు రబీలో కూడా అందిస్తాం..ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రైతులు కానీ, వైసీపీ కార్యకర్తలు కానీ సాగునీటికి ఇబ్బంది ఉందని ధర్నాలు చేశారా...రెండు కార్లపంటలకు సాగునీరు అందిస్తున్నాం.. పొలాలకు ఆయకట్టు రోడ్లు వేశాం.. తద్వారా పొలాల విలువలు పెంచాం..మరి సీమకు ఏమి ద్రోహం జరిగిందని తప్పుడు కూతలతో ప్రజలను మోసం చేస్తారు... వైసీపీ నేతల జీవితమే అబద్దాల మాయం.రైతులు, ప్రజలు వైసీపీ నేతలను నిలదీసి అడగండి.. వారి కళ్లకు పంటపొలాల్లో పారె సాగునీటిని చూపించడం.

## ప్రతి మహిళ చదవటం రాయటం నేర్చుకొని అక్షరాస్యులుగా మారాలి

ఒంగోలు , ప్రతినిధి: అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకొని, ప్రతి మహిళ చదవడం, వ్రాయడం నేర్చుకుని అక్షరాస్యులగామారాలని జిల్లా కలెక్టర్ శ్రీ పి. రాజాబాబు, పిలుపునిచ్చారు. ఉల్లాస్‌కార్యక్రమంలో భాగంగా సింగరాయకొండ మండలం, పాకల గ్రామంలోనిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ పి రాజాబాబు గురువారంసాయంత్రం సందర్శించారు. అక్షరాలు దిద్దుతున్న మహిళలతో మాట్లాడి,వారి అభ్యాస సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. హాజరవుతున్న మహిళలు,బోధనా పద్దతులు, తరగతుల నిర్వహణ, హాజరు నమోదు తదితరఅంశాలపై వాలంటీర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మహిళ రోజుకుకనీసం ఒక్క గంట సమయం కేటాయించి చదవడం, వ్రాయడంనేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా ఉల్లాస్ అక్షరాంధ్ర అక్షరాస్యతా కార్యక్రమాన్నిచదువురాని వారి కోసం ఏర్పాటు చేసిందని, రోజువారీ కార్యక్రమాలుముగించుకున్న తర్వాత రాత్రి వేళల్లో చదువుకోడానికి ఒక చక్కని అవకాశం కల్పించిందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, ప్రతి ఒక్కరూ కనీస విద్యావంతులుగా ఎదగాలని అన్నారు. దీనికోసం ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలను కూడా అభ్యాసకులకు అందించడం జరిగిందని, దీని ద్వారా చదవడం, వ్రాయడం, చిన్న పరీక్షలు సులువుగా వ్రాసే ధైర్యం వస్తుందని అన్నారు. ఒక్క వారం రోజుల్లోనే కొన్ని మాటలు చదవడం, వ్రాయడం కూడా వస్తుందని, అందించిన పుస్తకాలు పూర్తయ్యే వరకు నేర్చుకుంటే అన్ని వస్తాయని ఇంట్లో ఉన్న పిల్లలకు కూడా మీ ద్వారా చదివించడానికి చక్కని అవకాశం ఏర్పడుతుందని అన్నారు. సంతకం నేర్చిన మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తారని, కుటుంబ వ్యవహారాలను కూడా సరిదిద్దుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. జిల్లాలో లక్షా,29 వేల 497 మందిని ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీమతి లక్ష్మి ప్రసన్న, జడ్పీ సిఈఓ శ్రీ చిరంజీవి, డిఆర్డిఏ పిడి శ్రీ నారాయణ, వయోజన డిడి శ్రీ డి జగన్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు



# గులిమితో క్యాన్సర్ గుర్తింపు! వైద్య రంగంలో షాక్



చెవిలో పేరుకుపోయే గులిమి... ఇప్పటివరకు మనకు అసౌకర్యంగా అనిపించే ఒక చిన్న సమస్య మాత్రమే. కానీ అదే గులిమి ఒక రోజు క్యాన్సర్‌ను ముందే హెచ్చరించే సంకేతంగా మారుతుందని ఎవరైనా ఊహించారా? బ్రెజిల్‌లోని ఫెడరల్ యూనివర్సిటీ ఆఫ్ గోయాస్ శాస్త్రవేత్తలు చేసిన తాజా పరిశోధన ఈ ప్రశ్నకు సంచలనాత్మక సమాధానం ఇచ్చింది. చెవి గులిమిని ఆధారంగా తీసుకుని క్యాన్సర్‌ను గుర్తించే ఈ వినూత్న పరిశోధనకు “సెరూమెనోగ్రామ్” అనే పేరు పెట్టారు. ఈ ప్రాజెక్ట్‌కు 2025 కాపెస్ అవార్డుల్లో గౌరవ ప్రస్తావన కూడా లభించింది. ఇప్పటివరకు క్యాన్సర్ నిర్ధారణ అంటే ఖరీదైన రక్త పరీక్షలు, బాధాకరమైన బయాప్సీలు, ఖరీదైన స్కాన్‌లు గుర్తొస్తాయి. కానీ ఇప్పుడు... ఒక చిన్న గులిమి నమూనాతోనే శరీరంలో దాగి ఉన్న ప్రమాదాన్ని కనిపెట్టే దశకు వైద్యం చేరింది. శాస్త్రవేత్తల మాటల్లో చెప్పాలంటే – శరీరం ఆరోగ్యంగా ఉన్నప్పుడు చెవి గులిమి రసాయన కూర్పు దాదాపు ఒకేలా ఉంటుంది. కానీ క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధి మొదలైన వెంటనే ఆ రసాయన సమతుల్యత మారిపోతుంది. “చెవి గులిమి ఇప్పుడు మన ఆరోగ్యానికి వేలిముద్రలా మారింది” అని ఈ అధ్యయన సమన్వయకర్త నెల్సన్ అంటోనియోసి ఫిలో వ్యాఖ్యానించారు. అంటే... మన శరీరంలో ఏం జరుగుతుందో చెవి గులిమి చెప్పగలుగుతోంది. ఈ పరిశోధనలో భాగంగా 751 మంది నుంచి గులిమి నమూనాలను సేకరించారు. క్యాన్సర్ చికిత్సలో ఉన్న 531 మందిలో ఈ పరీక్ష ఖచ్చితంగా క్యాన్సర్ ఉనికిని గుర్తించింది. ఇక వ్యాధి లేనట్లు భావించిన 220 మందిలో 5 నమూనాలు అనుమానాస్పదంగా తేలాయి. తర్వాత సంప్రదాయ పరీక్షలు చేయగా... ఆశ్చర్యకరంగా ఆ ఐదుగురికీ నిజంగానే క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో ఈ విధానం ఎంత నమ్మదగినదో స్పష్టమైంది. ఇక్కడితో కథ ఆగలేదు. 2025లో మరో కీలక మైలురాయి చేరుకున్నారు శాస్త్రవేత్తలు. ఈ గులిమి ఆధారిత పరీక్ష ప్రీ–క్యాన్సర్ దశను కూడా గుర్తించగలదని వెల్లడించారు. అంటే వ్యాధి పూర్తిగా ప్రబలకముందే చికిత్స మొదలుపెట్టే అవకాశం. దీని వల్ల తక్కువ బాధ, తక్కువ ఖర్చు, ఎక్కువ జీవనావకాశాలు సాధ్యమవుతాయి. ’ ప్రస్తుతం నియంత్రణ నిబంధనల కారణంగా ఈ పరీక్ష బ్రెజిల్ ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో ఉచితంగా అందుబాటులో లేదు. అయినప్పటికీ, త్వరలోనే ప్రైవేటు ఆసుపత్రులు, ప్రభుత్వ విద్యా సంస్థల ద్వారా ఇది అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని వ్యాధులను గుర్తించే దిశగా.. ఇంకా ఆశ్చర్యం ఏమిటంటే... ఇదే సాంకేతికతను ఉపయోగించి అల్జీమర్స్, పార్కిన్సన్స్, డిమెన్షియా వంటి మెదడు సంబంధిత వ్యాధులను గుర్తించే దిశగా కూడా పరిశోధనలు సాగుతున్నాయి. ఇది విజయవంతమైతే, వైద్య నిర్ధారణ రంగమే కొత్త మలుపు తిరగనుంది. ఇంతకాలం శుభ్రం చేయాల్సిన వ్యర్థంగా భావించిన చెవి గులిమి... ఇప్పుడు ప్రాణాలు కాపాడే కీలక సూచనగా మారుతోంది. ఈ బ్రెజిలియన్ పరిశోధన ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతోంది – క్యాన్సర్‌ను సకాలంలో, చవకగా, సులభంగా గుర్తించడం ఇక అసాధ్యం కాదు.

# క్యాన్సర్ ఎందుకు పెరుగుతోంది? ఎలా జయించాలి?

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్న క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచడం, ముందస్తు నివారణకు ప్రోత్సహించడం, బాధితుల్లో ఆశను నింపడం ఈ దినం ప్రధాన ఉద్దేశ్యం. వైద్య శాస్త్రం ఎన్నో ముందడుగులు వేసినా, క్యాన్సర్ ఇప్పటికీ మానవాళికి అతిపెద్ద ఆరోగ్య సవాళ్లలో ఒకటిగా నిలుస్తోంది. భారతదేశంలోనే ప్రతి ఏడాది సుమారు 15 లక్షలకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నట్లు వైద్య నిపుణులు అంచనా వేస్తున్నారు. గత దశాబ్దంతో పోలిస్తే క్యాన్సర్ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒకప్పుడు పట్టణాలకు పరిమితమైన ఈ వ్యాధి, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. ప్రయాణీకులకు్యాన్సర్ పెరుగుదలకు ఒక్క కారణం లేదు. మారుతున్న జీవనశైలి ప్రధాన కారణంగా నిపుణులు చెబుతున్నారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పొగతాగడం, మద్యం సేవించడం, శారీరక వ్యాయామం లేకపోవడం, అధిక ఒత్తిడి, నిద్రలేమి వంటి అంశాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతున్నాయి. దీనితో పాటు కాలుష్యం, రసాయనాల వినియోగం, పురుగుమందులు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. మహిళల్లో ముఖ్యంగా స్తన క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కేసులు పెరుగుతుండగా, పురుషుల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్ ఎక్కువగా నమోదవుతున్నాయి. పొగాకు వినియోగం దీనికి ప్రధాన కారణంగా మారుతోంది. ఆలస్యమే ప్రమాదం క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణం ఆలస్యంగా గుర్తించడమే. ప్రారంభ దశలో క్యాన్సర్ లక్షణాలు చాలా స్వల్పంగా ఉండటం వల్ల చాలామంది నిర్లక్ష్యం చేస్తారు. ఫలితంగా వ్యాధి ముదిరిన దశలో మాత్రమే వైద్యులను ఆశ్రయిస్తారు. ఈ ఆలస్యం ప్రాణాంతకంగా



మారుతోంది. వైద్యులు చెబుతున్న ముఖ్యమైన విషయం ఏమిటంటే.. సకాలంలో గుర్తిస్తే క్యాన్సర్ పూర్తిగా నయం కావచ్చు. అందుకే రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు, స్క్రీనింగ్ పరీక్షలు ఎంతో కీలకం. నివారణే అసలైన విజయం క్యాన్సర్‌పై పోరాటంలో నివారణే అత్యంత శక్తివంతమైన ఆయుధం. పొగతాగడం పూర్తిగా మానడం ద్వారా నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని భారీగా తగ్గించవచ్చు. మద్యం సేవనాన్ని నియంత్రించడం, రోజూ కనీసం అరగంట శారీరక వ్యాయామం చేయడం ద్వారా శరీరంలోని హార్మోన్ల సమతుల్యత మెరుగుపడుతుంది. శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం కూడా ఎంతో ముఖ్యం. అధిక బరువు అనేక రకాల క్యాన్సర్లకు దారితీస్తుందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. భారత్ తో ఆడకపోతే పోతాగ్రోయ్.. కట్టకట్టుకు పోతారు నక్కతోక తొక్కొచ్చాడ్రోయ్– చిచ్చరపిడుగు దొరికాడు: రసవత్తరంగా టీ20 వరల్డ్ కప్ ప్రయాణీకులకు ఆహారమే ఔషధం క్యాన్సర్ నివారణలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు శరీరానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్లు అందిస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయి. టమాటాలో ఉండే లైకోపిన్, క్యారెట్‌లోని బీటా కెరోటిన్, బ్రోకోలీ, క్యాబేజీ వంటి క్రూసిఫెరస్ కూరగాయలు క్యాన్సర్ నిరోధక లక్షణాలు కలిగి ఉంటాయి. పసుపులోని కర్క్యూమిన్, వెల్లుల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. జంక్ ఫుడ్, అధిక చక్కెర, అధిక ఉప్పు ఉన్న ఆహారాన్ని తగ్గించడం ద్వారా శరీరంపై వచ్చే భారాన్ని తగ్గించవచ్చు. నీటిని తగినంత తీసుకోవడం కూడా చాలా అవసరం. ’ మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం క్యాన్సర్ చికిత్సలో మానసిక ఆరోగ్యం కూడా కీలకం. వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే చాలామంది మానసికంగా కుంగిపోతారు. భయం, ఒంటరితనం, నిరాశ చికిత్సపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కుటుంబ సభ్యుల మద్దతు, స్నేహితుల ప్రోత్సాహం, సమాజం నుంచి సహకారం రోగి కోలుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సానుకూల ఆలోచనలు, ధైర్యం, ఆశ రోగి పోరాట శక్తిని పెంచుతాయి. క్యాన్సర్ బాధితులను దూరం పెట్టకుండా, వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ. క్యాన్సర్‌ను జయించడం క్యాన్సర్ డే సందర్భంగా వైద్యులు, ఆరోగ్య నిపుణులు ఇస్తున్న సందేశం ఒక్కటే .. క్యాన్సర్ అనేది తప్పనిసరిగా ఓటమి కాదు. అవగాహన, ముందస్తు పరీక్షలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం, మానసిక ధైర్యం ఉంటే క్యాన్సర్‌ను జయించవచ్చు.


# రెస్టారెంట్ స్టైల్ పెరుగు వడలు.. ఇలా చేస్తే సూపర్ రుచులు!

మనం తీసుకునే ఆహారంలో బ్రేక్ ఫాస్ట్ కు చాలా ప్రాధాన్యత ఉంటుంది. అయితే బ్రేక్ ఫాస్ట్ గా తీసుకునే ఆహారం కూడా మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగించేలా ఉండాలి. అటువంటి ఆహారాలలో దహి వడ ఒకటి. వీటినే పెరుగు వడలు అని కూడా అంటారు. ఈ పెరుగు వడలను, చాలా సాఫ్ట్ గా రెస్టారెంట్ స్టైల్ లో ఎలా తయారు చేయాలి. అలా రావాలంటే ఎటువంటి చిట్కాలను పాటించాలి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. పెరుగు వడలు తయారీ కి కావలసిన పదార్థాలు మినప్పప్పు- ఆరేడు గంటల పాటు నానబెట్టి మెత్తగా రుబ్బుకున్న ది ఉప్పు- రుచికి తగినంత పచ్చిమిరపకాయలు- 4 అల్లం- చిన్న ముక్క కరివేపాకు- రెండు రెమ్మలు నూనె- పావు కిలో పెరుగు వడలు తయారీ ముందుగా పెరుగు వడలు తయారు చేయడానికి మినపప్పును ఆరేడు గంటల పాటు నానబెట్టుకొని మిక్సీలో కానీ గ్రైండర్లో కానీ మెత్తగా రుబ్బుకోవాలి. ఎక్కువ



నీరు పోయకుండా, కొద్దికొద్దిగా నీరు పోస్తూ రుబ్బుకోవాలి. మనం చేత్తో వడ చేసుకొని వేసుకోవడానికి ఎంత కన్సిస్టెన్సీ కావాలో అంతే ఉండేలా చూసుకోవాలి. ఈ మినపప్పుతో పాటే పచ్చిమిరపకాయలు, అల్లం, ఉప్పు, కరివేపాకు కూడా వేసి రుబ్బుకోవాలి. వడలు చేసుకున్నాక ఇలా తప్పక చెయ్యాలి పిండిని గిన్నెలో వేశాక పిండిని బాగా కలిపి బోలుగా వచ్చేలా చూడాలి. పిండి బాగా కలిపాక చిన్న ముద్దను నీటిలో వేస్తే అది తేలాలి. అప్పటిదాకా పిండిని కలపాలి. తేలినట్టు చూశాక స్టవ్ మీద పాన్ పెట్టి నూనె పోసి, నూనె కాగిన తర్వాత అందులో వడల పిండిని వడలా చేసుకుని మధ్యలో చిన్న రంధ్రం చేసి వేసి వడలు కాల్చుకోవాలి. ఆ తర్వాత వడలను తీసి నీళ్ళలో వేసి, పిండి వేరే గిన్నెలో వేసుకోవాలి. పెరుగులో వడలు ఇలా వేసుకోవాలి ఆ తర్వాత వడలను పెరుగులో వేసుకోవడానికి పెరుగులో కొద్దిగా ధనియాల పొడి, లైట్ గా సాల్ట్ కలిపి బాగా గట్టిగా, బాగా పలుచగా లేకుండా, మీడియం చిక్కగా ఉండేలా చూసుకోవాలి. అందులో కొద్దిగా పోపు వేసి కలుపుకోవాలి. ఆపై వడలు అన్నింటిని పెరుగులో నానబెట్టి ఐదారు గంటల తర్వాత తింటే వడ చాలా సాఫ్ట్ గా, టేస్టీగా రెస్టారెంట్ స్టైల్ లో ఉంటుంది.

# మద్యం తాగుతూ దమ్ము కొడుతున్నారా - అయితే, ఇది తెలుసుకోవాల్సిందే..!!



మద్యపానం.. ధూమపానం రెండూ హాని కరం. ఈ రెండింటిని కలిపితే మహా డేంజర్. కొత్త ఆరోగ్య సమస్యలు రావటం ఖాయం. గుండె జబ్బులు, జీర్ణ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కొంతమంది అప్పుడప్పుడు తాగే మద్యం, ధూమపానం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి హాని కలగదు అని భావిస్తారు. కానీ ఈ రెండింటిని కలిపి ఒకే సమయంలో చేయడం వల్ల ఆరోగ్యానికి రెట్టింపు నష్టం తప్పదని నిపుణులు హెచచరిస్తున్నారు. అసలు, ఈ రెండు కలిపి తీసుకోవం వలన ఏం జరుగుతుందో వివరిస్తున్నారు. ఇలా చేయవద్దని హెచ్చరికలు చేస్తున్నారు.చాలా మంది మద్యపానం సమయంలోనే ధూమపానం చేస్తూ ఉంటారు. దీని కారణంగా పైకి కనిపించని నష్టాలు ఎన్నో ఉన్నాయి. శరీరం పన ఒత్తిడి పెరుగుతుంది. శరీర డీహైడ్రేషన్‌కు దారి తీస్తుంది, సరైన నిర్ణయాలు తీసుకునే స్థామర్యం తగ్గేలా చేస్తుంది. ధూమపానం వల్ల ఏకకాలంలో శ్వాసకోశ వ్యవస్థపై దాడి జరుగుతుంది. శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. ఇక ఈ రెండు కలిసినప్పుడు జీర్ణవ్యవస్థకు అసౌకర్యం, గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు తలెత్తు తాయి. మరిన్ని కనుగొనండి క్రీడా ఉత్పత్తులు టీవీ అంతర్జాతీయ వార్తలు ప్రకటన సేవలు ంఎ సంబంధించిన వార్తలు వీడియో వార్తల సేవ సమన్వయ లోపం వంటి తక్షణ ప్రభావాలను కూడా అనుభవిస్తారు. ధూమపానం, మద్య పానం విడివిడిగా శరీరంలో ముఖ్యమైన అవయవాలను దెబ్బతీస్తాయి. ఇలాంటి రెండు కలిపి తీసుకోవటం వలన ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. ధూమపానం ఊపిరితిత్తులను దెబ్బతీస్తే, మద్యపానం కాలేయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇవి రెండు కలిసి గుండె ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తాయి. శరీరంలో అవయవాలన్నీ ఇబ్బందులకు గురి అవుతాయి. ఆరోగ్యానికి ప్రమాదం ఈ రెండు కలవటం వలన ఒకే సారి రక్తపోటు పెరిగి గుండెపై అధిక ఒత్తిడి పడుతుంది. కాల క్రమేణా ఇది శరీర రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుంది. తరచూ ఇన్ఫెక్షన్ ల బారిన పడాల్సి వస్తుంది. పునరుత్పత్తి ఆరోగ్యం దెబ్బతింటుంది. సంతానోత్పత్తి తగ్గడంతోపాటు లైంగిక సామర్థ్యం తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. ధూమపానం, మద్యపానం కలిపి చేయడం వల్ల ఊపిరితిత్తులు, కాలేయం, గొంతు, రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంతక సమస్యల బారిన పడాల్సి వస్తుంది. ంటలవతీబితిబవఎవనిబి దీర్ఘకాలిక మద్యపానం వల్ల కాలేయ సిర్రోసిస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. దీర్ఘకాలిక ధూమపానం వల్ల బ్రోన్కైటిస్, ఎంఫిసెమా, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. యువకులు, మధుమేహం ఉన్న వారు, శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారికి ఇవి మరింత హానిని కలిగిస్తాయి. యువకులు చిన్న వయసులోనే వీటిని అలవాటు చేసుకోవడం వల్ల వ్యసనంగా మారడంతో పాటు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రాయలసీమ స్పెషల్ శనగకాయ పచ్చడి ఇలా చేస్తే బెస్ట్..!

వంటింట్లో శనగకాయ పచ్చడి (వేరుశనగ పల్లీల పచ్చడి) కి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇది కేవలం టిఫిన్లలోకే కాకుండా, వేడివేడి అన్నంలోకి కూడా అద్భుతంగా ఉంటుంది. కాగా మాంసాహారంతో సమానమైన ప్రోటీన్ పల్లీల్లో ఉంటుంది. అలానే ఇందులో గుండెకు మేలు చేసే మోనో అన్ శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. తక్కువ పరిమాణంలో తిన్నా ఎక్కువ శక్తిని ఇస్తుంది. ఆరోగ్య ప్రయోజనాలు.. ఈ పచ్చడిని ఫ్రిజ్‌లో 1-2 రోజులు నిల్వ చేసుకోవచ్చు. వేరుశెనగల్లో ప్రోటీన్, మంచి కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఎనర్జీ ఇవ్వడంలో ఇది చాలా మంచిది. పల్లీలు కాలిపోకుండా మధ్యమంటపై వేయించడం చాలా ముఖ్యం. అలానే ఎక్కువ పులుపు ఇష్టంలేనివారు చింతపండు పరిమాణం తగ్గించుకోవచ్చు. వెల్లుల్లి ఇష్టంలేనివారు తీసేయొచ్చు, కానీ రాయలసీమ ఫ్లేవర్ కోసం ఇది బెస్ట్. ఈ పచ్చడిని 10 నిమిషాల్లోనే సులభంగా తయారు చేయవచ్చు. ంశ్రీబనీ ఖీవజీట “రెస్టారెంట్ స్టైల్ ‘గ్రీన్ మిర్చి చికెన్’.. ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్..!” కావలసిన పదార్థాలు.. వేరుశెనగ గుళ్లు (పల్లీలు) – 1 కప్పు“ఖాళీ కడుపుతో ఈ వాటర్ తీసుకుంటే చాలు.. క్లీన్” పచ్చిమిర్చి – 5-6 (కారం తగినట్లు) చింతపండు – చిన్న నిమ్మకాయంత వెల్లుల్లి రెబ్బలు – 4-5 జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ “పది నిమిషాల్లో తయారయ్యే మిక్స్‌డ్ వెజిటబుల్ పచ్చడి.. ఇలా చేస్తే అన్నం మెతుకు మిగలదు!” జీలకర్ర –½ స్పూన్ ఉప్పు – తగినంత నూనె – 2 స్పూన్లు ంటలవతీబితిబవఎవనిబి పోపు కోసం: ఆవాలు –½ స్పూన్ మినపప్పు – 1 స్పూన్ కరివేపాకు – కొద్దిగా ఎండుమిర్చి – 1 (ఐచ్ఛికం) తయారీ విధానం.. ముందుగా బాణలిలో వేరుశెనగ గుళ్లను మోస్తరు మంటపై దోరగా వేయించాలి. పల్లీలు బాగా చల్లారిన తర్వాత తొక్కలు తీసేసి పక్కన పెట్టుకోవాలి. అదే బాణలిలో కొద్దిగా నూనె వేసి పచ్చిమిర్చులను స్వల్పంగా వేయించాలి. ఇలా చేస్తే పచ్చడి వాసన, రుచి బాగా వస్తాయి. చల్లారిన పల్లీలు, వేయించిన పచ్చిమిర్చి, చింతపండు, వెల్లుల్లి, జీలకర్ర, ఉప్పు అన్నింటిని మిక్సీ జార్‌లో వేసి అవసరమైతే



కొద్దిగా నీళ్లు పోసి మెత్తగా రుబ్బాలి. మీకు నచ్చినట్లుగా కొంచెం రఫ్‌గా లేదా మెత్తగా చేసుకోవచ్చు. చిన్న బాణలిలో నూనె వేడి చేసి ఆవాలు, మినపప్పు, ఎండుమిర్చి, కరివేపాకు వేసి పోపు పెట్టాలి. ఈ పోపును పచ్చడిలో కలిపితే రుచి మరింత పెరుగుతుంది.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

సినిమా

# చంద్రహాస్ 'హీరోయిన్'.. అలా అనేసిందేంటి?



టీవీ యాక్టర్ ప్రభాకర్ కుమారుడు, రామ్ నగర్ బన్నీ ఫేమ్ చంద్రహాస్ గురించి తెలిసిందే.. సాధారణంగా ఎవరైనా హీరో అయ్యాక ట్యాగ్ వస్తుంది.. ట్రోలింగ్ బారిన పడతారు.. కానీ చంద్రహాస్ సినీ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇవ్వకుండానే యాటిట్యూడ్ స్టార్ అయిపోయాడు.. చూడడానికి హీరో కటౌట్ తో పాటు మంచి ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఉన్న చంద్రహాస్ ను అంతా అలాగే పిలుస్తున్నారు. ముఖ్యంగా తన డెబ్యూ మూవీ రామ్ నగర్ బన్నీ మూవీ రిలీజ్ కు ముందు చాలా నెగెటివిటీ ఎదుర్కొన్నాడు. తన సినిమా ఈవెంట్ లో అతడి ఎక్స్ప్రెషన్స్ కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా.. దాని మీద విపరీతంగా ట్రోలింగ్ జరిగింది. అదే సమయంలో చంద్రహాస్ ఫస్ట్ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభావం చూపించలేకపోయింది. చంద్రహాస్ కు షాక్ ఇచ్చింది. అయితే ఇప్పుడు బరాబర్ ప్రేమిస్తా అంటూ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాకు పాపులర్ డైరెక్టర్ జయంత్ సి పరాన్జీ సపోర్ట్ గా నిలిచారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్ గా నటిస్తుండగా.. ఆమె రీసెంట్ గా జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్ లో చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈవెంట్ లో హోస్ట్ మేఘన దగ్గరికి వచ్చి.. చంద్రహాస్ గురించి ఒక మాట చెప్పాలంటే, ఏం చెబుతారని అడగ్గా.. ఆమె నవ్వుతూ సమాధానం ఇచ్చింది. బరాబర్ యూటిట్యూడ్ ఉందని చెప్పుకొచ్చింది. అప్పుడే హోస్ట్ కూడా బరాబర్ చంద్రహాస్ యాటిట్యూడ్ స్టార్ అని అనగా.. ఈవెంట్ కు వచ్చిన వారంతా నవ్వేశారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. దీంతో నెటిజన్లు, సినీ ప్రియులు రెస్పాండ్ అవుతూ.. హీరోయిన్ కూడా అలా అనేసిందేంటి అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. తెలంగాణలోని రుద్రారం అనే విలేజ్ బ్యాక్ డ్రాప్ లో ఉండబోతుందని.. పరస్పరం గొడవలు పడే ఊరిలో ప్రేమ, యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో సాగే లవ్ స్టోరీని మేకర్స్ చూపించబోతున్నట్లు ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ చెప్పకనే చెబుతోంది. ఫిబ్రవరి 6న థియేటర్లలో సినిమా విడుదల కానుండగా.. చంద్ర హాస్, మేఘనా ముఖర్జీతోపాటు అర్జున్ మహి, మురళీధర్ గౌడ్, లక్ష్మణ్ మీసాల, మధునందన్, అభయ్ నవీన్ సహా ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సీసీ క్రియేషన్స్, ఏవీఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఏవీఆర్ నిర్మిస్తున్నారు. మరి బరాబర్ ప్రేమిస్తా మూవీ ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# మెగాస్టార్ మూవీలో సూపర్ స్టార్.. ఏంటీ మ్యాటర్!

: మెగాస్టార్ చిరంజీవి సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రియులు ఎప్పుడూ వెయిట్ చేస్తూనే ఉంటారు. ఇప్పుడు మాస్ డైరెక్టర్ బాబీ కొల్లితో ఆయన మళ్లీ చేతులు కలపడంతో చిరు కొత్త ప్రాజెక్ట్ పై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన వాల్తేరు వీరయ్య బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుని.. మెగాస్టార్ కెరీర్‌లో మరో బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు అదే సక్సెస్ కాంబో రిపీట్ అవుతుండటంతో మెగా 158 ప్రాజెక్టు కోసం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బంగాల్ బ్యాక్ డ్రాప్ లో సాగే పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాగా సినిమా తెరకెక్కుతోందని సమాచారం. మాస్, ఎమోషన్, యాక్షన్ అంశాలతో కథను బాబీ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఫ్యాన్స్ కోరుకునే మాస్ అవతార్ లో చిరును చూపించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారట. అయితే ఆ సినిమాలో మాలీవుడ్ సూపర్ స్టార్ మోహన్ లాల్ యాక్ట్ చేస్తున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఆ మధ్య.. ఆయనను మేకర్స్ సంప్రదించారని, కానీ రెమ్యూనరేషన్ విషయంలో డీల్ కుదరలేదని టాక్ వినిపించింది. కానీ ఇప్పుడు మోహన్ లాల్.. బాబీ- చిరు మూవీలోకి తీసుకున్నారని తెలుస్తోంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో ఆయన కనిపించనున్నట్లు సమచారం. సినిమాలో మోహన్ లాల్ ది కేవలం గెస్ట్ రోల్ కాకుండా.. కథను కీలక మలుపు తిప్పే పాత్రగా ఉండబోతుందని వినికిడి. అయితే చిరంజీవి, మోహన్ లాల్ వంటి ఇద్దరు దిగ్గజ నటులు ఒకే ఫ్రేమ్ లో స్క్రీన్ పై కనిపిస్తే ప్రేక్షకులకు అది నిజంగా ఫుల్ మీల్స్ లాంటి అనుభూతినే ఇస్తుంది. వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు హై-



వోల్టేజ్ యాక్షన్ తో పాటు భావోద్వేగాలతో ఉంటాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది‌. సమయంలో హీరోయిన్ గా సీనియర్ బ్యూటీ ప్రియమణిని ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో చిరంజీవి సరసన ఆమె నటించకపోవడంతో ఆ కాంబినేషన్ కొత్తగా అనిపించనుంది. కథలో ఆమె పాత్రకు కూడా మంచి ప్రాధాన్యత ఉండబోతుందని, కీలక మలుపులకు కారణమయ్యేలా రోల్ ను డిజైన్ చేశారని సమాచారం. మూవీకి కాకా అనే మాస్ టైటిల్ ను పెట్టాలని చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే బాబీ సినిమాలకు క్యాచీ టైటిల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయన్న విషయం తెలిసిందే. భారీ బడ్జెట్ తో కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్ నిర్మిస్తున్న ఆ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 2027 సంక్రాంతి కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారట. తండ్రీకూతుళ్ల సెంటిమెంట్ తో పాటు మాస్ ఎలిమెంట్స్ తో సినిమా ఉండబోతుందని అంచనా. మరి మెగాస్టార్, మోహన్ లాల్ కాంబినేషన్.. ఏ రేంజ్ లో సందడి చేయనుందో వేచి చూడాలి.



# వెరైటీ డ్రెస్ లో ఆకట్టుకుంటున్న మృణాల్!

: సినీ సెలబ్రిటీలు నిత్యం అందంతో, గ్లామర్ తో ఆకట్టుకోవడమే కాకుండా ట్రెండీ అవుట్ ఫిట్ తో కూడా ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా వెరైటీ డ్రెస్సులతో ఫ్యాషన్ ప్రియులను అలరిస్తున్నారు. భిన్న విభిన్నమైన వస్త్రధారణలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అటు ఫాలోవర్స్ గా మార్చుకుంటున్నారు. అలాంటి వారిలో ప్రముఖ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. తాజాగా ఆరెంజ్ కలర్ అవుట్ ఫిట్ ధరించిన ఈమె ఇది కాస్త వెరైటీగా ఉండడంతో దీనికి ఆమె క్యాప్షన్ కూడా జోడించింది. ఇది వెరైటీ డ్రెస్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. మొత్తానికి అయితే తన వెరైటీ డ్రెస్ తో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఇకపోతే ఫ్యాషన్ ప్రియులను ఈ డ్రెస్ బాగా ఆకట్టుకుంటుంది అని చెప్పవచ్చు. వెరైటీ ఇండియా డిజైన్ చేసిన ఈ అవుట్ ఫిట్ మృణాల్ అందాన్ని రెట్టింపు చేసింది అనడంలో సందేహం లేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ధరించిన ఈ ఔట్ఫిట్ అందరిని ఆకట్టుకుంటుంది. ఇది చూసిన అభిమానులు ఫ్యాషన్ సెన్స్ కి కేరాఫ్ అడ్రస్ అంటూ కామెంట్లు చేస్తుంటే.. మరి కొంతమంది మృణాల్ ఎప్పటికప్పుడు తన అందంతో అలరిస్తోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు.. హిందీ సీరియల్ ద్వారా 2012లోనే నటన రంగ ప్రవేశం చేసిన మృణాల్ ఠాగూర్ 2014లో మరాఠీ సినిమా ద్వారా నటిగా సినీ రంగంలోకి ప్రవేశించింది. ఈ సినిమా తర్వాత మరాఠీతో పాటు హిందీలో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఈమె తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో సీతారామం సినిమా చేసి మొదటి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో సీత క్యారెక్టర్ లో కట్టు బొట్టుతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ. ఒక్క సినిమాతో తెలుగు ప్రేక్షకులు ఈమెను సొంతింటి ఆడపడుచులా ఓన్ చేసుకున్నారు అనడంలో సందేహం లేదు.¯ ట్రీట్ లవ్



సోనియా , బట్ల హౌస్, ఘోస్ట్ స్టోరీస్, తుఫాన్, ధమాకా, జెర్సీ వంటి హిందీ చిత్రాలలో నటించిన ఈమె.. తెలుగులో సీతారామం సినిమా తర్వాత హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాలలో నటించింది. ప్రస్తుతం అడవి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. వాస్తవానికి ఇందులో మొదటి శృతిహాసన్ హీరోయిన్గా ఛాన్స్ కొట్టేసింది. కానీ కొంత షూటింగ్ పూర్తి అయ్యాక చిత్ర బృందంతో విభేదాలు ఏర్పడడం వల్లే ఆమె సినిమా నుంచి తప్పుకుంది. ఆ తర్వాత మృణాల్ ఠాగూర్ ను పరిచయం చేస్తూ ఒక వీడియోని కూడా రిలీజ్ చేశారు మేకర్స్. ఇక ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానంది. అలా ఒకవైపు తెలుగు చిత్రాలలో అవకాశం అందుకుంటున్న ఈమె మరొకవైపు హిందీలో కూడా బిజీగా మారినట్లు సమాచారం. ఇంకొక వైపు ఇలా సోషల్ మీడియా వేదికగా ట్రెండీ ఔట్ ఫిట్ తో ప్యాషన్ ప్రియులను ఆకట్టుకుంటూ దూసుకుపోతోంది.



